
ప్రజాశక్తి

శుక్రవారం 15 ఆగస్టు 2025 | 12 పేజీలు



తిరుపతి



చిత్తూరు



ఎన్నాళ్లో వేచిన ఉదయం..!

నేటినుంచి ఆర్టీసీ బస్సుల్లో 'ఫ్రీ'
మహిళలకు ఉచిత ప్రయాణం
కొన్నింటికే 'స్త్రీశక్తి' పరిమితం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

మహిళలు ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న 'మహిళా శక్తి' పథకం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని అమల్లోకి రానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపైనే అయ్యింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న నారీమణుల కల సాకారం కానుంది. శుక్రవారం సాయంత్రం మంత్రి జిల్లాలో ప్రారంభించనున్నారు. అప్పటినుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమల్లోకి రానుంది. కండిషన్ల మధ్య కొన్ని బస్సుల్లోనే ఈ ఉచిత ప్రయాణం అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రభావం ఆటోకార్మికులు, ప్రైవేట్ ట్రావెల్స్‌పైన తీవ్రంగా ఉంటుందని ఆయా వర్గాల్లో అలజడి మొదలయ్యింది.

తిరుపతి జిల్లా ప్రముఖమైన ఆధ్యాత్మిక జిల్లా. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి నెలకొన్న ప్రాంతం. దక్షిణ కైలాసంగా పేరుగడించిన శ్రీకాళహస్తి, ప్రమాణాలకు నెలవైన స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి కొలువైన కాణిపాకం వంటి ప్రముఖ ఆలయాలు, ప్రపంచ దేశాల్లో భారతదేశ ఖ్యాతిని ఇనుమండింప చేస్తున్న శాటిలైట్ల ప్రయోగ కేంద్రం ఇస్రో వంటి సాంకేతిక అందిపుచ్చుకున్న జిల్లా. వీటితో పాటు సముద్రతీరం, పులికాట్ సరస్సు హొయలు, తలకోన వంటి అనేక జలపాతాలు, దట్టమైన ఆటవీ ప్రాంతం, ప్రపంచంలోనే అరుదైన వృక్షాలు, సినిమా షూటింగ్‌లకు అనువైన ప్రాంతాలు గల ప్రముఖ పర్యాటక కేంద్రం తిరుపతి జిల్లా. తిరుపతి జిల్లా పర్యటన అంటేనే పర్యాటకులు ఎగిరి గెంతేస్తారు. అలాంటి పర్యాటక ప్రాంతాలకు ఉచిత ప్రయాణం అంటే ఉత్సాహానికి కొదవేముంది. అందులో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం అంటే కుటుంబ సమేతంగా రావాల్సిందే. ఆధ్యాత్మికంగానే కాకుండా, రోజువారి కూలికి వెళ్లే కూలీలు, కార్మికులు, విద్యార్థులు తదితర వర్గాల వారికి ఈ ఉచిత ప్రయాణం సంతోషదాయకమే.

2024 ఎన్నికల సందర్భంగా టిడిపి ఎన్నికల హామీ మేరకు సూపర్‌సిక్స్‌లో భాగమైన మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం పథకాన్ని ఆగస్టు 15 శుక్రవారం నుంచి రాష్ట్రంలో అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. మరి కొన్ని గంటల్లో ఈ పథకం అమలు కానుంది. ఈ పథకానికి జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు అర్హులు. 2011 జనాభా లెక్కల ప్రకారం తిరుపతి జిల్లాలో 8లక్షల మంది మహిళలు ఉన్నారు. గత 14 సంవత్సరాల్లో పెరిగిన లెక్కల ప్రకారం జిల్లా వ్యాప్తంగా 12 లక్షల మంది మహిళలు

2లో

'ఫ్రీ బస్సు'
ఆటో కార్మికులకు శాపం

తిరుపతిలో వినూత్న నిరసన



వార్త మెయిన్‌లో..

మహిళలకు బస్సుల్లో ఉచితం కల్పిస్తే ఆటో కార్మికులు ఎలా బతకాలంటూ నిరసన



2 లో





నేడే స్వాతంత్ర్య దినం
వీరుల త్యాగఫలం



వార్త తరువాయి..

ఎన్నాళ్లో వేచిన ఉదయం

ఉంటారని అధికారులు అంచనా వేశారు. వీరందరికి ఉచిత ప్రయాణం అమలు కానుంది. ఆధార్‌కార్డు, ఓటర్ కార్డు, ఏదైనా గుర్తింపు కల్గిన కార్డు చూపించి నిర్ధేశించిన ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. తిరుపతి జిల్లా తిరుపతి, మంగళం, అలిపిరి, తిరుమల, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి, వాకాడ బస్సు డిపోలు ఉన్నాయి. ప్రభుత్వం, ఆర్‌టిసి అధికారులు నిర్దేశించిన ప్రకారం పల్లెవెలుగు, డీలక్స్, అల్ట్రాడీలక్స్, ఎక్స్‌ప్రెస్, మెట్రోఎక్స్‌ప్రెస్ బస్సులో ఉచిత ప్రయాణం, ఈ రకమైన బస్సులు జిల్లాలో 365 బస్సులు ఉన్నాయి. ఇవి కాకుండా సరిహద్దు జిల్లాలైన కడప, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే బస్సుల సంఖ్య అదనం. కానీ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమలకు మాత్రం ఉచిత ప్రయాణం అనుమతి లేదు. తిరుపతి నుంచి తిరుమలకు, రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలను నుంచి నేరుగా తిరుమలకు ప్రయాణించే బస్సుల్లో సైతం అనుమతి లేదు. మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్ (హిజ్రాల)కు కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తించనుంది. ఆగస్టు 15వ తేది సాయంత్రం 4.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారికంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంబించనున్నారు. అప్పటి నుంచి నిరంరతం మహిళలకు ఉచిత ప్రయాణం అమలు కానుంది. కానీ ఉచిత ప్రయాణంపై జిల్లలోని మహిళల్లో మిశ్రమ స్పందన ఉంది. మహిళల అభిప్రాయాలు వారి మాటల్లోనే....

తిరుమలకూ ఇస్తే బాగుంటుంది : సునీత, గృహిణి, తిరుపతి



గవర్నమెంటోళ్లు పెట్టిన ఫ్రీ బస్సు బాగానే ఉంది. కానీ తిరుమల కొండకు కూడా పెట్టాలి. ఆడోళ్లకు గుళ్లు, గోపురాలంటేనే ఎక్కువ ఇష్టం. కొండకు లేకపోతే పెద్దగా ప్రయోజం లేదు. గవర్నమెంట్ స్పందించి కొండకు కూడా ఉచితంగా నడపాలి.

తిరుపతిలో టౌన్ సర్వీసులు ఏర్పాటు చేయాలి

: ఎం.సాయిలక్ష్మి, టెక్నీషియన్, తిరుపతి



తిరుపతిలో బతుకు దెరువు కోసం చుట్టుపక్కల నుంచి వలసవచ్చి జీవించే వాళ్లు ఎక్కువగా ఉన్నారు. జీవకోన, మంగళం, రామానుజపల్లి, ఎంఆర్‌పల్లి, చెన్నారెడ్డి కాలనీ, ఆటోనగర్, కాటన్‌మిల్లు, పేరూరు, ఇలా తిరుపతి శివారు ప్రాంతాల్లో అధికంగా పేదలు, మధ్యతరగతి ప్రాంతాల వారు నివశిస్తున్నారు. వారంతా వివిధ కూలీపనులకు, ఉద్యోగ రిత్యా నిత్యం తిరుపతికి రావాలి. నగరంలో టౌన్ సర్వీసులు లేవు. వారికి షేర్ ఆటోలే దిక్కు. తిరుపతిలో టౌన్‌సర్వీసులు ఏర్పాటు చేస్తే ఎక్కువ మంది మహిళలకు మేలు జరుగుతుంది.

విద్యార్థులకు పెద్దగా ప్రయోజనం లేదు : సిజి భవ్యశ్రీ, పారామెడికల్ విద్యార్థి, తిరుపతి



తిరుపతి ప్రపంచంలోనే అతిపెద్ద విద్యాకేంద్రం. 8 యూనివర్శిటీలు, దానికి అనుబంధంగా డిగ్రీ, జూనియర్ కాలేజీలు అనేకం ఉన్నాయి. బయట ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ భాగం ప్రయివేట్ హాస్టళ్లలో ఉంటూ ఇక్కడ చదువుకుంటున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అనేది తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి వచ్చే కొంత మంది విద్యార్థులకు ప్రయోజనం ఉన్నా, అధికబాగం విద్యార్థులకు ఇది ఏ మాత్రం పనికిరాదు. విద్యార్థులకు ప్రత్యామ్నాయ సర్వీసులు నడిపితే ఉపయోగకరం.

నేడు మంత్రిచే ఉచిత ప్రయాణం ప్రారంభం

జగదీష్, జిల్లా ప్రజారవాణాధికారి, తిరుపతి

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసి బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 15 తేది సాయంత్రం 4.30 గంటలకు అమరావతిలో ప్రారంభిస్తారు. అనంతరం తిరుపతి జిల్లాలో 5 గంటలకు రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా తిరుపతి గ్యారేజీలో ఉచిత సర్వీసులు ప్రారంభిస్తారు. ఆ వెనువెంటనే మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభమై, నిరంతరం కొనసాగుతుంది. దీన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

శివారు ప్రాంతాలకు 'సుస్తీ'

మంగళంలో పెరుగుతున్న జ్వరపీడితులు
వాతావరణ మార్పుతో ఆస్పత్రులు కిటకిట
రోడ్లపై ఎక్కడ చూసినా కుళ్లిన 'చెత్తే'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి శివారు ప్రాంతాలకు సుస్తీ చేసింది.. వాతావరణ మార్పుల కారణంగా ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీలో జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. మంగళం ప్రాంతం జనాభా దాదాపు 40 వేలకు పైమాటే. తిరుపతి-కరకంబాడి మార్గానికి ఆనుకుని ఉన్న మంగళం ప్రాంతంలో శానిటేషన్ పూర్తిస్థాయిలో లేనందువలన ప్రజలు రోగాల బారిన పడుతూ ఆసుపత్రులకు క్యూ కట్టే పరిస్థితి నెలకొంది. మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గత రెండు రోజులుగా అవుట్ పేషెంట్ రికార్డులను పరిశీలిస్తే ఈ విషయం ఇట్టే అర్ధమవుతుంది. జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులతో స్థానికంగా నివాసం ఉండే ప్రజలు వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నట్లుగా ఇక్కడి సిబ్బంది చెబుతున్న


జ్వరపీడితులతో ఆస్పత్రి కిటకిట

పరిస్థితి.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత ఏది...?

వాతావరణ శాఖ అందించే ముందస్తు హెచ్చరికల ద్వారా ఆయా సంబంధిత డిపార్ట్మెంటులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని తద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేవారు. ప్రస్తుతం మంగళం ప్రాంతంలో ఉన్న అనిశ్చిత పరిస్థితికి సీజనల్గా వచ్చే వ్యాధులపై ముందస్తు అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్నట్లుగా కనిపించడం లేదు. ఆరోగ్యశాఖ సిబ్బంది వారికి కేటాయించిన హ్యాబిటేషన్లలో వాతావరణ మార్పులకు అనుగుణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు ముందస్తు హెచ్చరిక సమాచారాన్ని అందించాల్సి ఉంది. కానీ ఇది కూడా ప్రతి హ్యాబిటేషన్లో జరిగినట్లుగా కనిపించడం లేదు. ఈ లోపభూయిష్ట పరిస్థితితో ప్రజలు ఆస్పత్రుల బాటపట్టాల్సి వస్తోంది. ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం కూడా అంతంత మాత్రంగానే ఆరోగ్య శాఖ నిర్వహిస్తోందన్న విమర్శలూ లేకపోలేదు.

లోపించిన శానిటేషన్ తో మరింత ముప్పు.....

ఉమ్మడి మంగళం ప్రాంతంలో శానిటేషన్ లోపంతో ప్రజలకు మరింత ముప్పు కలుగుతుందా...? అంటే వాస్తవంగా శానిటేషన్ నిర్వహణ చూస్తుంటే అవుననే చెప్పాలి. చెత్త కుండీలు, చెత్త దెబ్బల నుండి చెత్తను సేకరించిన తర్వాత ఆ ప్రాంతంలో ఏదేని వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా బ్లీచింగ్ చల్లాల్సి ఉంటుంది. కానీ ఉమ్మడి మంగళం ప్రాంతంలో అధికార పార్టీ కార్యక్రమాలు కావచ్చు, ఎమ్మెల్యే పర్యటన కావచ్చు ఈ కార్యక్రమాలకు తప్ప చెత్తను శుభ్రం చేసిన చోట బ్లీచింగ్ చల్లడమే లేదు. ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం అంతంతమాత్రంగానే నడుస్తోంది. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగిన జిల్లా ఉన్నతాధికారులైన మంగళం ప్రాంతంపై దష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని మంగళం ప్రాంత ప్రజలు కోరుతున్నారు.


రోడ్లపై చెత్త పేరుకుపోయిన దృశ్యం

భారీ త్రివర్ణ పతాక ప్రదర్శన ర్యాలీ

ప్రజాశక్తి -తిరుమల

టిఎస్ఎన్ పురంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు 'ఆజాదికా అమృత మహోత్సవ్ 'కార్యక్రమంలో భాగంగా సుమారు 400 మంది విద్యార్థులతో 500 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు భుజాలపై మోస్తూ తిరుపతి నగర వీధుల్లో ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరి సహకారంతో వారి జయ జయ ద్వానాల మధ్య విద్యార్థుల జాతీయ నినాదాలతో అత్యంత ఘనంగా ఆనందోత్సవాల మధ్య ప్రదర్శన సాగింది .ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖ వారు సహాయ సహకారాలు అందించారు. అలిపిరి సిఐ రామకిషోర్ పచ్చ జెండా ఊపడంతో ఈ ప్రదర్శన ప్రారంభమైంది.

ఈ ప్రదర్శనను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో ప్రధాని మోడీ 'ఆజాదికా అమృత మహోత్సవ్ 'హర్ ఘర్కా తిరంగాలో భాగంగా మనం ఈ రోజు భారీ మొవ్వన్నెల జెండాతో ప్రదర్శనగా తిరునగర వీధుల్లో వెళ్ళామన్నారు. ఈ ప్రదర్శన ప్రజల్లో దేశభక్తిని, జాతీయతా భావాన్ని, స్వతంత్ర యోధుల పట్ల గౌరవాన్ని పెంపొందించాలని నిర్వహించామన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ డాక్టర్ మోహన్ బాబు , డీన్ రాజశేఖర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య విజయవంతం గా నిర్వహించడం జరిగింది.

నేడు ప్రతిభా విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

'స్వాతంత్ర్యం- భారత రాజ్యాంగ స్ఫూర్తి-దేశాభివృద్ధి' అంశంపై వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని 26 మండలాల్లో 115 ప్రభుత్వ పాఠశాలల్లో పదివేల మందికి పైగా విద్యార్థులకు పోటీలను పెట్టినట్లు నిర్వాహకులు ఎం.నాగార్జున ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జూనియర్లు (6,7 తరగతులు), సీనియర్లు (8,9, 10 తరగతులు)కు వేర్వేరుగా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభచాటి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లను శుక్రవారం జరిగే స్వాతంత్ర్య దినోత్సవ సభలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీ పరీక్షల నిర్వహణలో మూడు జిల్లాల్లో దాదాపు 200 మంది ఉపాధ్యాయులు, 115 మంది ప్రధానోపాధ్యాయులు సహకారం అందించారని



తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో వేమన విజ్ఞానకేంద్రం నిర్వాహకులు మల్లారపు నాగార్జున, నడ్డినారాయణ, గురునాధం, ముఖేష్, నెల్లూరు మునిలక్ష్మి, బాలాజీ చౌదరి, తహసున్నీసా, శ్రీనివాసులు, నెమలేటి కిట్టన్న, మునిరామయ్య, జయరామ్,రామమూర్తి పాల్గొన్నారు.

హ్యాండ్ ఎంబ్రాయిడరీ, టైలరింగ్ సర్టిఫికెట్లు పంపిణీ

తిరుపతి టౌన్ : నవసమాజ్ సేవా సమాజ్, ఎన్ఎఎస్ఎస్ సంస్థ జనరల్ సెక్రటరీ ఎండి రహంతుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో ఎంసిఆర్ కాలనీలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ సమీపంలోని అంబేద్కర్ కాలనీలో మహిళలకు ఉచిత హ్యాండ్ ఎంబ్రాయిడరీ, టైలరింగ్ శిక్షణా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. గురువారం ఘర్‌ఘర్ తిరంగా వేడుకల అనంతరం ఈ సర్టిఫికెట్లను సీనియర్ టిడిపి నాయకులు మబ్బు దేవనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. నేర్చుకున్న టైలరింగ్ ద్వారా ఆర్థికంగా ఎదిగి, పిల్లలను గొప్ప చదువులు చదివించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.మోహన్, డాక్టర్ సుధాకర్, కెఆర్ వెంకటాచలం, పి.లావణ్య పాల్గొన్నారు.

'షోకాజ్' నోటీసులను వెనక్కి తీసుకోవాలి : సిపిఎం

తిరుపతి టౌన్ : తిరుపతి నగరంలో మంగళవారం నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీకి సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది హాజరు కాలేదని 305 మందికి ఇచ్చిన షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ నోటీసుల వల్ల ఉద్యోగుల మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగులకు, మున్సిపల్ సిబ్బందికి సరైన సమాచారం లేని కారణంగానే హాజరుకాలేకపోయారని తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. పనిభారంతో సచివాలయ సిబ్బంది పనిచేస్తున్నారని, సరైన సమాచారం ఉండి ఉంటే వచ్చి ఉండేవారని సూచించారు.



శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

రెండు దశాబ్దాలుగా శ్రీవారి మెట్టు భక్తులను నమ్ముకుని చిరు వ్యాపారాలు చేసుకుంటున్న పేదలకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి టీటీడీ అడిషనల్ ఇఓ వెంకయ్య చౌదరికి విజ్ఞప్తి చేశారు. గురువారం వెంకయ్య చౌదరిని తిరుమలలోని ఆయన కార్యాలయంలో కందారపు మురళి కలిసి వినతి పత్రం సమర్పించారు. మరో వారం రోజులలో చిరు వ్యాపారాలు చేపట్టిన నిరసన దీక్షలు ఏడాది కాలానికి చేరుకుంటాయని ఆయనకు గుర్తు చేశారు. అధికారులను, టీటీడీ బోర్డు పెద్దలను పలుమార్లు కలిసి విన్నవించిన విషయాన్ని వివరించారు. సమస్య పరిష్కారానికి ఎదురవుతున్న సాంకేతిక అంశాలను వెంకయ్య చౌదరి కందారపు మురళికి వివరించారు. చిరు వ్యాపారుల పట్ల సానుకూల దక్పథం ఉందని వారికి న్యాయం చేయడానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తామని వెంకయ్య చౌదరి హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు చిట్టిబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వంట సామగ్రి చోరీ



వంట గదిని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - నాగలాపురం: మండలంలోని వెళ్ళూరు ఎంపీపీ పాఠశాలలో బుధవారం రాత్రి వంట సామగ్రి చోరీ అయినట్లు ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి తెలిపారు. ఇక గ్యాస్ సిలిండర్, స్టవ్, ఒక నెలకు సరిపడా ముడి సరుకులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వంట గది తాళాలు పగల కొట్టి దోచుకెళ్ళినట్లు స్థానిక పోలీసు స్టేషన్లో ఎంఈఓ బాబయ్య, జనార్ధనరాజు పిర్యాదు చేశారు. ఎస్ఐ సునీల్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎర్రచందనం స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్షతో, రూ.6 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు ఇచ్చారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్.సుబ్బా రాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. క్రైమ్ నెంబరు 15/2020 కేసులో ఓ ముద్దాయి తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ బీట్ చామల రేంజి పరిధిలో అరెస్టయ్యాడని, ఈ వ్యక్తి తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన చిన్నస్వామిగా గుర్తించమన్నారు. ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి సదరు స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించామన్నారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నిరుపేదలకు చేతినిండా పని.. మూడు పూటలా అన్నం పెడుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ సూచించారు. శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ఎంపేడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. వరవ కాలువ పనులకు ఎంత కూలీ ఇస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కనీస వేతనం వచ్చేలా పనులు కల్పించాలని ఆదేశించారు. ఏపీడి సరిత, చంద్రశేఖర్ రాజు, ఏపీవో దినేష్ పాల్గొన్నారు.

జూడో పోటీల్లో విద్యార్థినికి కాంస్యం



ప్రజాశక్తి -ఏర్పేడు : ఇటీవల గుంటూరు జిల్లా పెద్దపరిమి ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జూడో జట్టుకు ప్రాతినిధ్యం వహించిన పాపానాయుడు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యామిని 40 కేజీల విభాగంలో కాంస్య పథకం కైవసం చేసుకుంది. ప్రధానోపాధ్యాయులు ఎం. మారయ్య, ఉపాధ్యాయ బృంద యామిని ని అభినందించారు.

పులివెందుల ఫలితాలు జగన్‌కు చెంపపెట్టు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికల ఫలితాలు జగన్ కు చెంపపెట్టు అని తంగేళ్ల పాలెం సింగిల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్ పేర్కొన్నారు. జెడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పట్ల గురువారం కూటమినేతలు హర్షం వ్యక్తం చేశారు. ఐదు దశాబ్దాలుగా పులివెందులలో జగన్ కట్టిన ఫ్యాక్షన్ గోడలను బద్దలు కొట్టి ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పారని తెలిపారు. బిసి విభాగం నాయకులు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం శివ పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ 'సూపర్ హిట్'



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసి సూపర్ హిట్ కొట్టామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం విజయవంతం కావడంపై గురువారం రైతుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు స్వచ్ఛందంగా ట్రాక్టర్లలో తరలివచ్చి ఊరందూరు నుండి పట్టణ నాలుగు మాడ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద ఏటా రూ.20 వేలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమేనన్నారు. రైతే రాజు.. రైతే దేశానికి వెన్నుముక' అన్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలకనుగుణంగా చంద్రబాబు పాలన సాగుతుందని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ప్రోత్సాహకాలు రైతులకు అందుతాయని భరోసా ఇచ్చారు. మామిడి రైతులకు బోర్డు ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. రావిళ్ల మునిరాజా నాయుడు, రంగినేని చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అన్నా లోకనాథం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: తెలుగు యాదవ మహాసభ ఆంధ్ర రాష్ట్ర అధికార ప్రతినిధిగా అన్నా లోకనాథాన్ని నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు కోనా గురవయ్య నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా అన్నా లోకనాథం, తనను ఈ పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఉషోదయ వాకర్స్ అసోసియేషన్, పుత్తూరు వారిచే దిగువ కంద్రిగ, ఎస్వి పురంలో, తిరుపతి వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే, కొండూరు వెంకమరాజు, చెన్నై ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 140 మందికి కంటి పరీక్షలు చేసి, 24మందికి కేటరక్ట్ అపరేషన్‌కి ఎంపిక చేశారు. ఈ శిబిరంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేటి రవిరాజు, కార్యదర్శి రామ్మోహన్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ చంద్రబాబు, వైద్యులు పాల్గొన్నారు.

తుడా షాపులు వేలం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తుడా ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో గల 18 షాపులకు వేలం నిర్వహించగా 12 షాపులు కేటాయించడమైనది. వీటి ద్వారా నెలకు 1,11,793 రూపాయలు అద్దె లభిస్తుంది. మిగతా 6 షాపులకు గాను ఎవరూ వేలంలో పాల్గొనలేదు. ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి డాక్టర్ ఎన్వి శ్రీకాంత్ బాబు, భూ సేకరణ అధికారి సుగుణ, డిఇ నరేష్ బాబు, ఎస్‌డిఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.

57వ రోజూ నిరసన దీక్షలు

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్:రామారావుని బదిలీ చేయాలని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ గూడూరు డి.ఎస్.పికి కార్మికులు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ సాధన కోసం చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం నాటికి 57వ రోజుకు చేరాయి.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR
I.A.No. 174/2023, IA No.175/2023, IA No.176/2023 and IA No.177/2023 I.A.No.178/2023, I.A.No.179/2023
In
O.S.No. 222 of 2018

Between:
C.Sridhar Naidu & another ...Petitioners/Plaintiffs
And:
D.Madhava Rao & others ....Respondents/Defendants

To
The Respondent No.31.
Smt Bhargavi W/o Chinnababu Naidu, D/o Late Gajendra Naidu, House-wife, residing at Goverdhanagiri Village, Bangarupalyam Revenue Mandal, Chittoor District A.P.

Take notice that the above petitions for your notice and appearance are stand posted to **02-09-2025 at 10-30 a.m**. before the above Court. Therefore at your liberty to appear either in person or through Advocate before the above Court on **02-09-2025 at 10-30 A.M.** and to raise objections if any, failing which the matter will be decided according to law.

Sd/- **G.VASANTHA KUMAR**
Advocate for Petitioners/Plaintiffs,
Place :Chittoor, Date: 11-08-2025

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR
I.A.No. 97/2022, IA No.98/2022, IA No.99/2022 and IA No.100/2022, IA No.101/2022 and IA No.102/2022
In
O.S.No. 222 of 2018

Between:
C.Sridhar Naidu & another ...Petitioners/Plaintiffs
And:
D.Madhava Rao & others ....Respondents/Defendants

To
The Respondent No.31.
Smt Bhargavi W/o Chinnababu Naidu, D/o Late Gajendra Naidu, House-wife, residing at Goverdhanagiri Village, Bangarupalyam Revenue Mandal, Chittoor District A.P.

Take notice that the above petitions for your notice and appearance are stand posted to **02-09-2025 at 10-30 a.m**. before the above Court. Therefore at your liberty to appear either in person or through Advocate before the above Court on **02-09-2025 at 10-30 A.M.** and to raise objections if any, failing which the matter will be decided according to law.

Sd/- **G.VASANTHA KUMAR**
Advocate for Petitioners/Plaintiffs,
Place :Chittoor, Date: 11-08-2025

IN THE COURT OF DISTRICT MUNSIF CUM JUDICIAL MAGISTRATE AT GUMMIDIPOONDI
I.A.NO: 1 OF 2023
IN
O.S.NO: 409 OF 2019

BALASUBRAMANIAM
...PETITIONER/PLAINTIFF
1.DHANANJEYAN (DIED) & OTHERS
...RESPONDENTS/DEFENDANTS

TO,
R4) VANAJA, D/O.THIRUPAL, RESIDING AT, MITTA KANDIGAI, PUDHUR VILLAGE, NAIDUPETTAI MANDAL, NELLORE DISTRICT.

NOTICE

Please take notice that the above in I.A.No. 1 of 2023 in O.S.No. 409 of 2019 case is stand posted on 26.8.2025 for your appearance. you are hereby required to appear before the above court at 10.30 AM on that day either in person or through a pleader failing which the matter will be decided exparte.

Mr.R.SRIDAR, B.L.,
Mr.P.BALAJI, B.L.,
COUNSEL FOR THE PETITIONER/PLAINTIFF

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక,
ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

ఉపాధ్యాయులకు, విద్యార్థినీ, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది
కె.వి.బి.పురం మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే
నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
మరియు స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

కృష్ణయ్య వి.ఆర్.ఓ
ఆరెగ్రామం,
కె.వి.బి.పురం మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే
నినాదంతో అక్షరమే ఆయుధంగా
ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి
45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు మరియు
ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అభిమాని
వడమాలపేట, తిరుపతి జిల్లా

నీటి సంరక్షణకు కృషి చేయండి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - రామచంద్రాపురం: సాగునీటి సంఘాల అధ్యక్షులు, అధికారులు, రైతులు ప్రతి నీటి బొట్టును వడిసి పట్టి, నీటి సంరక్షణకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో సీఎం నీటి సంఘాల సభ్యులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వరద నీటిని నిల్వ ఉంచడానికి నీటిపారుదల శాఖ, నరేగా పథకాల ద్వారా చెక్ డ్యామ్స్, నీటి కుంటలు, ఫారం పాండ్స్, రాక్ఫిల్ డ్యామ్స్, ట్రెంచెస్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో చెరువులు, సప్లై చానల్స్, కుంటల ఆక్రమణలను తొలగించి, వాటిని అభివృద్ధి చేసి వర్షపు నీరు వృధా పోకుండా నిలిచేలా చర్యలు చేపట్టాలన్నారు. చెరువు గట్లు, రిజర్వాయర్ల గేట్లు, మొరువలు, సాగునీటి కాలువలను మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్ రావు, ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి చంద్రశేఖర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఏఈ ఎత్తి రాజులు, జయపాల్ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

పిల్లారిపట్టులో కెరీర్ ప్లానింగ్ సదస్సు



సమావేశంలో ప్రసంగిస్తున్న డిప్యూటీ చీఫ్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మునిసిపాలిటీ, పిల్లారిపట్టులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఐఎస్ఈఈ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో బుధవారం కెరీర్ ప్లానింగ్ స్ట్రాటజీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ బ్యూరో డిప్యూటీ చీఫ్ శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలు, ఆసక్తులు, పరిశ్రమ అవసరాల ప్రకారం వృత్తి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఇంటర్వ్యూ సన్నద్ధత తదితర అంశాలపై విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకుని, వాటిని చేరుకునేందుకు కావలసిన శిక్షణ, అనుభవాన్ని సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు.

ఎస్వీయూలో అకడమిక్ కన్సల్టెంట్లకు ఉత్తర్వులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న తాత్కాలిక అధ్యాపకుల పనితీరుపై సమీక్ష చేసి 2025-26 విద్యా సంవత్సరానికి ఈ రోజు సాయంత్రం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ ఎస్వీయూలో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ల పనితీరుపై సమీక్ష 2019 తర్వాత జరగలేదని, అందువల్ల ఈ విద్యాసంవత్సరానికి వారి విద్యాబోధన, పరిశోధనల ఆధారంగా జూలై 1 వ తేదీ నుంచి 5 వ తేదీ వరకు శాఖల వారీగా రివ్యూ నిర్వహించామని చెప్పారు. వారిలోని నైపుణ్యాలను ఖచ్చితంగా అంచనా వేయడానికి నిపుణులతో మౌఖిక పరీక్ష నిర్వహించామని, వీడియోల ద్వారా వారి నైపుణ్యాలను రికార్డు చేసి, మెరుగైన ప్రతిభ కనబరిచిన వారికి 2025-26 విద్యాసంవత్సరం పనిచేసే ఉత్తర్వులను విశ్వవిద్యాలయం పాలకమండలి అనుమతి తీసుకుని జారీచేశామని తెలిపారు. కొన్ని విభాగాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో, ప్రత్యేక కమిటీ ద్వారా అధ్యయనం చేయించి, ఆయా శాఖల్లో అవసరమైనంత వరకే అకడమిక్ కన్సల్టెంట్లను తీసుకున్నామన్నారు. 206 మంది అకడమిక్ కన్సల్టెంట్లను సైన్స్, ఆర్ట్స్, కామర్స్, మేనేజ్మెంట్, ఫార్మసీ, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రతిభ ఆధారంగా తీసుకోవడం జరిగిందని, వారి ఉత్తర్వులను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కు పంపించామని తెలిపారు.

కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా పాలకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ పాలకులు కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా మారి వారికి అనుకూలంగా రూపొందించిన చీకటి జీఓను వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా నిర్వహించి, జీవో ప్రతులను దహనం చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులకి విద్యా సంస్థలలో ప్రవేశం లేకుండా జీవో చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరువిలో అత్యాధునిక లివర్ క్లినిక్ ప్రారంభం



ఎల్ క్యూబ్, నరువి హాస్పిటల్‌ల మధ్య ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): వేలూరులోని నరువి ఆసుపత్రిలో ప్రత్యేకంగా గురువారం అత్యాధునిక లివర్ క్లినిక్‌ను నరువి హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ జీవీ సంపత్ ప్రారంభించారు. ఇక్కడ ప్రత్యేకంగా లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ చేయడానికి అనువుగా పరికరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు అనేకం చేసిన నరువి ఆసుపత్రి, దీనికి అనుగుణంగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ సర్జరీలకు ఎల్.క్యూబ్ మెడికల్ బృందం సహకరించగా, ఈ బృందానికి డాక్టర్ జాయ్ వర్గీస్, డాక్టర్ వివేక విజ్‌లు నాయకత్వం వహిస్తున్నారన్నారు. వీరు ఇకపై నరువి ఆసుపత్రిలోనే తమ సేవలను అందించనున్నార న్నారు. ఈ బృందం ఇటీవల ఒకే రోజు నాలుగు లివర్ ట్రాన్స్ ప్లాంట్స్ చేసినట్లు వివరించారు. ఎల్ క్యూబ్, నరువి ఆసుపత్రిల మధ్య ఈ విషయమై ఒప్పందం జరిగిందన్నారు. ఇప్పటికే లివర్ సమస్యల తో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నరువి ఆసు పత్రికి రోగులు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్ పర్సన్ అనితా సంపత్, ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్ హెన్రీ, జాకబ్ జోస్, శరవణన్ రామన్, నితిన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక
గంధమహోత్సవం



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధ మహోత్సవం మత గురువుల ప్రత్యేక ప్రార్థనలతో బుధవారం రాత్రి జరిగింది. ఈ గంధ మహోత్సవానికి పరిసర గ్రామాలేకాక, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేశారు. తెలుగు సినిమా నటుడు చలపతిరావు ఈ మహోత్సవానికి హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం గంధాన్ని దర్గా వద్దకు చేర్చి హజ్రత్ వారి సమాధికి లేపనం చేశారు. సినీ నటుడు చలపతి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కిందట దర్గాకు నటుడు భానుచందర్‌తో కలిసి వచ్చానని, మళ్లీ ఈరోజు గురువు మగ్దూమ్ ద్వారా తెలుసుకొని వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్, షానవాజ్, సందాని బాష, గోల్డెన్ గౌస్, షబ్బీర్, యస్దాని, సైదులు, మత గురువులు మగ్దూమ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి, దిల్దార్ అలీషా బాసిత్ తమిళనాడు, ఖమర్ అలీషా అంజద్,మజహర్ అలీషా అబ్దుల్లా, గౌస్ మస్తాన్, ఖాదరి, రహమాన్ అలీషా తిరుపతి, సలీం చిష్టి, గౌస్ అలీ షా చెన్నై ఫయాజ్, షాజహాన్, అహ్మద్ బాషా, ఇస్మాయిల్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ వర్సిటీలో
ఆహారంలో పురుగులు



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలోని నకుల బాలుర వసతి గృహంలో అల్పాహారంలో పురుగులు పడ్డాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులు వర్సిటీ అడిషనల్ వార్డెన్ తిరుపతి రెడ్డికి ఫిర్యాదు చేయగా ఆయన సంబంధిత సామాజిక వర్గ విద్యార్థులపై బెదిరింపులకు దిగాడని వాపోయారు. అడిషనల్ వార్డెన్ సమక్షంలోనే ఈ విధంగా జరగడం సిగ్గుచేటని, విద్యార్థులకు, బీసీ విద్యార్థి నాయకులకు అవమానకరమన్నారు. వర్సిటీ ఇంచార్జీ ఉపకులపతి దృష్టికి విషయం తీసుకెళ్లగా తిరుపతి రెడ్డిని సమర్థించారని ఆవేదన వ్యక్తం చేశారు. అడిషనల్ వార్డెన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యుఎన్ రావు, విజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.







79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

హాజరుకానున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 15వ తేదీన చిత్తూరు జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో జరగబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈనెల 14వ తేదీన రాత్రి ప్రత్యేక విమానంలో హైదరాబాదు నుండి బయలుదేరి తిరుపతి విమానాశ్రయానికి రాత్రి 10.30 గంటకు తిరుపతి విమానాశ్రయం చేరుకుంటారని, అనంతరం రోడ్డుమార్గం ద్వారా చిత్తూరుకు బయలుదేరి చిత్తూరు ఆర్ అండ్ బి అతిథిగృహంకు చేరుకుని ఆరోజు రాత్రి చిత్తూరులో బస చేస్తాంని, 15న ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి తర్వాత ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటల నుండి రెండు గంటల వరకు చిత్తూరు బ్రహ్మకుమారి ఆశ్రమంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని, సాయంత్రం 4:30 గంటల నుండి 5.30 గంటల వరకు చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లో శ్రీశక్తి పథకం ను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా హార్సీ హిల్స్‌కు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.



79 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చిత్తూరు రూరల్ మండలంలోని తుమ్మిందా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘర్ ఘర్‌కా తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం 79 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. జన విజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.అరుణ శివప్రసాద్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వసంత లక్ష్మి, ఉపాధ్యాయులు లలిత, అమర్నాథ్, జ్ఞాన దీపం, జయమని పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై సైకిల్ ర్యాలీ

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చిత్తూరు నగరంలోని సైకిల్ రైడర్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సైకిల్ రైడర్స్ సభ్యులు పర్యావరణంపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి, మొక్కలు నాటడం వాటి పెంపకం, నగరంతోపాటు చుట్టుపక్కట గ్రామాల్లో దాదాపు 50 కిలోమీటర్లు సైకిల్‌పై పయనిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్లు భరత్, జయంత్, సభ్యులు సూరి, మంజు, వినోద్, అడ్వకేట్ ఏలుమల, మురళి, నీలేష్ పాల్గొన్నారు.



జెండా పండగకు ముస్తాబవుతున్నా ఆరోగ్య కేంద్రం

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 15వ తేదీన జెండా పండుగకు ముస్తాబవుతోంది. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి కృష్ణ చైతన్య తమ సిబ్బందితో కలిసి జెండా ఎగురవేసే దిమ్మె చుట్టూ శుభ్రం చేయించి, జెండా ఎగరవేసే పైపుకు పెయింటింగ్ వేయించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.









తలకోన ఆలయ భూమి పూజకు కలెక్టర్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - యర్రావారిపాలెం:ప్రముఖ పుణ్యక్షేత్రమైన తలకోనలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 18 కోట్ల రూపాయల నిధులతో నూతన ఆలయ నిర్మాణానికి ఆగస్టు 18న చేయబోయే భూమి పూజ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను తలకోన ఆలయ చైర్మన్ సోమనాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం సాదరంగా ఆహ్వానించారు. అలాగే టీటీడీ ఈవో, జేఈవో, విజిలెన్స్ ఆఫీసర్ రామ కుమార్‌లను కలిసి తలకోన ఆలయ భూమి పూజకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ అన్నా సముద్రం మధు, మండల టిడిపి అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాథ, సింగల్ విండోచైర్మన్ రఘు, నాయకులు విశ్వ నాథరెడ్డి, కొల్లు ప్రసాద్,మాజీ సర్పంచులు సుధాకర్, దేవి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట సిఐటియు కార్యాలయంలో సూళ్లూరుపేట మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు సంవత్సరాలకు గాను కొత్త కమిటీని



ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిన్నయ్య, ఉపాధ్యక్షులుగా రామయ్య, శ్రీదేవి, సెక్రటరీ చంగయ్య, కోశాధికారిగా రమణయ్య, సహాయ కార్యదర్శులుగా బాలయ్య, చంగమ్మ, కమిటీ సభ్యులుగా చిన్నిబాబు, వల్లెమ్మ, భక్తవత్సలం, వెంకటరత్నంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కామ్రేడ్ అల్లెయ్య, తిరుపతి జిల్లా మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు చెంగయ్య, సిఐటియు నాయకులు కె సాంబశివయ్య కె లక్ష్మయ్య, ఎస్‌కె రియాజ్‌లు పాల్గొన్నారు.

భూసేకరణ చట్టంపై బుక్‌లెట్ ఆవిష్కరణ



ప్రజాశక్తి - సత్యవేడు:ప్రభుత్వం తమ అవసరాల కొరకు రైతుల వద్ద నుండి భూసేకరణ చేస్తున్న సందర్భంలో 2013 భూ సేకరణ చట్టం ఏమి చెబుతోంది, భూ రక్షణ కోసం రైతులు ఏమి చేయాలి అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుక్లెట్‌ను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో సత్యవేడులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం పారిశ్రామిక, రోడ్లు, నీటి ప్రాజెక్టులకు, విమానాశ్రయాలకు, పైప్ లైన్ల అవసరాలకు, తదితర ప్రభుత్వ అవసరాల కొరకు భూసేకరణ చేస్తున్న సందర్భంలో అధికారులు 2013వ భూ సేకరణ చట్టం అనుసరించకుండా వారి ఇష్టానుసారం యాక్టును ఉపయోగించి రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేస్తున్నారని విమర్శించారు. రైతుల నుండి భూసేకరణ చేసే సందర్భంలో రైతులకు భూ పరిహారం, ఎనిమిది లక్షల రూపాయలకు ఇవ్వాలని తెలిపారు. ఈ చట్టంపై అవగాహన కలిగి అధికారులను ప్రశ్నించి తగు పరిహారం పొందే విధంగా పోరాటాలు సాగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. పట్టా భూములకు డీకేటి భూములకు సమాన హక్కులు ఉన్నాయని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు ఈ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్, యువజన సంఘం నాయకుడు మురళి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మునుస్వామి, కృష్ణయ్య, వెంకటేశు, యేసయ్య, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

తాటిపర్తి కుటుంబానికి చింతా మోహన్ పరామర్శ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి కుటుంబాన్ని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ గురువారం పరామర్శించారు. చెంచురెడ్డి మూడు రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందగా చింతామోహన్ అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోయారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి ఇంటికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. చెంచు రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. దశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీకి చెంచు రెడ్డి సేవలందించారని, ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు నరేంద్ర నాయుడు పాల్గొన్నారు.

శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా నానబాల సుబ్బారావు

ప్రజాశక్తి - నాయుడుపేట: నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా తనను నియమించిన సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి, సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పోలేరమ్మ కమిటీకి చైర్మన్‌గా నూతనంగా ఎంపికైన నన్నాబాల సుబ్బారావు అన్నారు. నానాబాల సుబ్బారావును పలువురు టిడిపి నాయకులు గురువారం ఆయన నివాసంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరూ ఆయన ఇంకా పై స్థాయికి ఎదిగి ఎన్నో పదవులు స్వీకరించాలని కోరుకున్నారు. తిరుపతి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం.సుధీర్, టిడిపి నాయకులు వ్యాపారవేత్త ఆకుల కుబేరుమని పలువురు టిడిపి నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా..?

ప్రజాశక్తి -కోట : కోట మండలం, విద్యానగర్, గాంధీబొమ్మ వద్ద నుండి ప్రకాశం కాలనీకు వెళ్లే రోడ్డు గుంతల మయమై వాహనచోదకులకు చుక్కలు చూపుతున్నాయి. చిన్నపాటి వర్షానికే గుంటలు నీటితో నిండి, బురదమయమవుతున్నాయి. పట్టణంలో ప్రధాన రహదారి అయినందును వాహనాల



రాకపోకలు అధికంగా ఉంటాయి. ఈ రోడ్డుపైనే తిరుగుతున్నా అధికారులకు చీమ కుట్టినట్టు కూడా లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్అండ్‌బి అధికారులు ఆధీనంలో ఉన్న ఈ రహదారుల్లో గుంతలను పూడ్చేస్తామంటూ ముందుకు వచ్చి, చిన్న గుంతను పెద్ద గుంత చేసి, దానిపై కంకర వేసి, మరమ్మతు చేసినప్పటికీ.. కొద్ది రోజుల్లోనే యధావిధిగా రోడ్డు మరి కాస్త పెద్ద గుంతలతో పాదచారులు, వాహన చోదకులు అసహనానికి గురవుతున్నారు. పెద్ద వాహనాలు వెళ్లేప్పుడు పక్కన వెళుతున్న వారిపై బురద నీరు చిమ్ముతోందని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్డు మొత్తం గుంతల మయం కావడంతో రాకపోకలకు వాహనదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం అధ్వాన స్థితిలో ఉన్న గుంతలను పూడ్చి, వాటిపై తారువేసి మరమ్మతు చేయడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గుంతల్లో వర్షం పడిన నీరు నిండడంతో ప్రయాణికులకు రోడ్డు ఏదో.. గుంట ఏదో తెలియక ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయి తూతూ మంత్రంగా గుంతలను పూడ్చి నిధులు వృథా చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షాలకు కంకరతో పాటు వేసిన మట్టి నీటికి కొట్టుకుపోయింది. వెంటనే ఈ రహదారులను ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

చంద్రగిరి కోటలో బయటపడ్డ 11వ శతాబ్దం నాటి కట్టడం..!

ప్రజాశక్తి - రామచంద్రాపురం(చంద్రగిరి): తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి రాయల కోటలో 11వ శతాబ్దం నాటి పురాతన కట్టడం బయటపడింది. కోట నుండి అగరాలకు వెళ్లే రహదారి సమీపంలోని ఓ రైతు తన భూమి చదును చేసే క్రమంలో గురువారం





మట్టి దిబ్బలు ఒరిగిపోయాయి. ఈ క్రమంలో మట్టి దిబ్బల్లో కూరుకుపోయిన మండపం ఆనవాళ్లు బయట పడ్డాయి. భారీ రాతి కూసాలు, ధ్వంసమైన ఓ విగ్రహం కనిపించినట్లు స్థానికులు తెలిపారు. కోట పరిసర ప్రాంతాల్లో ఎలాంటి తవ్వకాలకు అనుమతిలేదు. ఇదిలా ఉండగా ఏడాదిన్నర క్రితం ఓ రైతు తన పొలాన్ని చదును చేస్తుండగా శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాలు బయట పడటం వాస్తవమే. పురాతన కట్టడాలు బయటపడటంతో సమాచారం అందుకున్న పురావస్తు శాఖ అధికారులు అప్పట్లో సదరు స్థలాన్ని పరిశీలించి ఇకమీదట ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టరాదని ఆ రైతును ఆదేశించినట్లు స్థానికుల సమాచారం. ఈ విషయంగా పురావస్తు శాఖ అధికారిని వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం లేదని తమ పరిధిలో ఎలాంటి తవ్వకాలు జరగలేదని కట్టడాలు బయటపడలేదన్నారు. కొంతమంది ఈ విషయాన్ని సోషల్ మీడియాలో వైరల్ చేయటంతో స్థానికంగా కలకలం చోటుచేసుకుంది.

పేదవారిపై మున్సిపల్ కమిషనర్ దౌర్జన్యం ఆపాలి: సిఐటియు

ప్రజాశక్తి - నాయుడుపేట: తిరుపతి జిల్లా, నాయుడుపేట పట్టణ పరిధిలో ఎన్నో స్థలాలు ఉన్నవారి చేతిలో కబ్జాలకు గురై అన్యాకాంతమైపోతున్నా, అధికారులు ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవు, ఆక్రమణలపై నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఎంతోమంది పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఆయన ఏనాడు




స్పందించలేదు. పైగా ఆయన వివరణ ఇస్తూ అవన్నీ కూడా ఆర్ అండ్ బి మరియు హైవే అథారిటీ వాళ్లకు సంబంధించినవి అని వాటిపై మాకు ఎలాంటి అధికారాలు లేవని వాటిపై చర్యలు తీసుకునే హక్కు ఆయా శాఖలకు మాత్రమే ఉంటుందని తప్పించుకున్నారు. కానీ పేదవారు బతుకుతెరువు కోసం ఏర్పరచుకున్న స్థలాన్ని ఖాళీ చేయించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపడంలో ఆంతర్యమేమిటో ఆయనే తెలపాలి. ఏ ఒక్కరికి ఇబ్బంది లేని పేద మినీ వ్యాన్ డ్రైవర్లు వాహనాలు నిలుపుకుంటున్న స్థలం మాత్రం అధికారులు కనిపించిందా..? పోలీసులను తీసుకొచ్చి మాపై అరెస్టులకు పాల్పడాల్సిన అత్యవసరం మున్సిపల్ కమిషనర్‌కు ఏమిటని మినీ వ్యాన్ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలపై హక్కు ఉన్నవారికే గాని పేదవారికి లేదంటూ అభాగ్యులపై ప్రభుత్వ అధికారులు దౌర్జన్యం చేయడం దుర్మార్గమని నాయుడుపేట సిఐటియు నాయకులు శివకవి ముకుందా ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ పుజులుల్లకి ఆర్ అండ్ బి స్థలంలో ఉన్న ఆటో స్టాండ్‌పై మాత్రం ప్రత్యేక శ్రద్ధ ఎందుకని ముకుంద ప్రశ్నించారు. అంబేద్కర్ భవనం ఎదురుగా ఆర్ ఎం బి స్థలంలో 50 మంది వ్యాన్ డ్రైవర్లు తమ వాహనాలు ఆపుకొని బాడుగలకు పోయి జీవనం సాగిస్తుండగా, వారిపై పోలీసులు, మున్సిపాలిటీ సిబ్బంది గురువారం ఆ స్థలాన్ని ఖాళీ చేయాలంటూ అరెస్టులకు పాల్పడ్డారు. వ్యాన్ డ్రైవర్లను, యూనియన్ నాయకులను మున్సిపల్ కమిషనర్ చర్యలకు పిలిచి పక్కన స్థలం ఏర్పాటు చేస్తామని చెప్పకుండా, ఉన్నపలంగా పోలీసులను, మున్సిపాలిటీ సిబ్బందిని తీసుకునివచ్చి అరెస్టు చేయించడం సరైన విధానం కాదని శివకవి ముకుంద ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అన్నా క్యాంటీన్ వద్ద వ్యానులు ఆపుకుంటుండగా, అన్న క్యాంటీన్ కట్టాలని ఖాళీ చేయించి, అంబేద్కర్ భవనం ఎదురుగా ఉన్న స్థలంలో బండ్లు ఆపుకోండి ట్రాఫిక్ అంతరాయం ఉండదు అని గత కమిషనర్ చెప్పడంతో అక్కడనుండి అంబేద్కర్ భవనం ఎదురుగా పది సంవత్సరముల నుండి బండ్లు ఆపుకొని జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఉన్నపలంగా ఖాళీ చేయండి ఇక్కడ కోర్టు కట్టాలని తెలుపడం ఏమిటని ప్రశ్నించారు. ఈ స్థలం ఆర్ఎంబికి సంబంధించినది, వ్యాన్లు పెట్టుకొని టాక్సులు కట్టుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పినా వినకుండా వ్యాను డ్రైవర్లను, సిఐటియు నాయకులను అరెస్టు చేశారు.ఈ ఘటనలో మినీ వ్యాన్ డ్రైవర్లు సతీష్, మస్తాన్ రెడ్డి, గిరి, రమణయ్య, చంగయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారెపాకంలో విద్యార్థులకు వినోద్, నాగమణి దంపతులు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐడి కార్డు దాతలను సత్కరించారు.

ఒంటరి ఏనుగుతో జాగ్రత్త

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: మండలంలోని కోటకాడపల్లి పంచాయతీ గ్రామ అటవి సమీప ప్రాంతాల్లో ఒంటరి ఏనుగు సంచరిస్తోందని అటవీశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కోటగాడపల్లి, వలసపల్లి, విజర్ కాలనీ గ్రామాల్లో ఒంటరి ఏనుగు సంచరించే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎలమంద సూచించారు.



నేడు ఉచిత బస్సు ప్రారంభించనున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ మంగళంలో మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించనున్నారు. తిరుపతి-మంగళం ప్రాంతానికి ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలని స్థానిక టిడిపి నాయకులు చిన్నరెడ్డిబాబు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, ఎమ్మెల్యే పులివర్తి నానికి వినతి ఇచ్చినట్లుగా ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

3 ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: సత్యవేడు నియోజకవర్గం రైతులకు, ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గురువారం నారాయణ వనం మండలం, పాలమంగళం సౌత్ గ్రామంలో జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్‌తో కలిసి 3 ఫేస్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ 24 గంటల 3 ఫేస్ ట్రాన్స్ ఫార్మర్‌తో రైతులకు, మరమగ్గ కార్మికులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ ఆర్టీ యాకాంబరం, మాజీ ఎంపిపి గోవింద స్వామి, టిడిపి నేత మాణిక్యం రెడ్డి, ఎంపీడీఓ, విద్యుత్ శాఖ ఏడీ, డీఈ, ఏఈ, అధికారులు, సర్పంచ్, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కేశవులుకు ఘన నివాళి



ప్రజాశక్తి - గూడూరు టౌన్ :గూడూరు సిపియం కార్యాలయంలో కామ్రేడ్ కేశవులు 4 వ వర్థంతి సందర్భంగా వెంకట రామిరెడ్డి అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ కేశవులు యుటిఎఫ్‌కి, బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామంజి మణి, సుబ్బయ్య , చంద్రయ్య , వెంకట రావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధగా చదువుకోండి



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై శ్రద్ధ చూపాలని, పుత్తూరు రూరల్ సిఐ రాజశేఖర్ సూచించారు. పుత్తూరు సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం పోలీసులు సీనియర్ విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ కొత్తగా అడ్మిషన్ పొందిన బిటెక్ విద్యార్థులను ర్యాగింగ్ చేయకుండా సోదర భావంతో మెలగాలని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నారాయణం సిఐ రవీంద్ర మాట్లాడుతూ ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణవనం ఎస్సై రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ జనార్దన్ రాజు, మధు, రమేష్, హెచ్ఓడిలు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈవో ఆకస్మిక తనిఖీలు



విద్యార్థుల బుక్స్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో హేమలత

ప్రజాశక్తి- తవణంపల్లి: మండల పరిధిలోని ఇ.వెంకటాపురం ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ హేమలత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు పట్టికను పరిశీలించారు. ఈనెల 11వ తేదీ నుంచి జరిగిన ఫార్మేట్ పరీక్ష అసెస్మెంట్ బుక్స్‌ను తరగతి వారీగా పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. ప్రధానోపాధ్యాయురాలు చాముండేశ్వరి, సిఆర్‌పి చిట్టిబాబు పాల్గొన్నారు.

జిల్లా మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ



పిహెచ్‌సిలోని రికార్డులను పరిశీలిస్తున్న వేణుగోపాల్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పిహెచ్‌సి పరిధిలో మలేరియా, డెంగీ జర్వరాల నమోదు గురించి రికార్డ్స్ పరిశీలించారు. అలాగే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం గురించి ఆరా తీశారు. ఏఎన్‌ఎంలు రక్త నమూనా పరీక్షలు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని సూచించారు. డాక్టర్ విజయ చందర్, డాక్టర్ శాలిని, సబ్ యూనిట్ అధికారి జయశంకర్, ల్యాబ్ టెక్నీషియన్ జిలానీ, ఫార్మసిస్ట్ సారామతి పాల్గొన్నారు

పిచ్చి మొక్కల తొలగింపు

ప్రజాశక్తి- కార్వేటినగరం: స్థానిక డీ.ఎంపురం ఉన్నత పాఠశాల ఆటస్థలంలోని పిచ్చి మొక్కలను గురువారం పాఠశాల కమిటీ ఛైర్మన్ త్యాగరాజు తొలగించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్నీ పురష్కరించుకుని చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరచడానికి చర్యలు చేపట్టినట్లు హెచ్‌ఎం నాదముని రెడ్డి తెలిపారు. వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు సరస్వతి, బొజ్జా రాము, డిల్లీ బాబు, మాలతి, కలైవాణి, రాములు పాల్గొన్నారు.

ఎర్రకోట స్వాతంత్ర్య సంబరాలకు గడ్డంవారి పల్లి సర్పంచ్



ప్రజాశక్తి- చౌడేపల్లి: ఢిల్లీలో జరగనున్న స్వాతంత్ర్య సంబరాల్లో గడ్డంవారిపల్లికి చెందిన సర్పంచ్ భాగ్యవతి హరినాథ్‌కు ఆహ్వానం అందింది. పంచాయతీలో అనేక సంస్కరణలు తేవడంతో పాటు వాటర్ షెడ్ నిర్వహణలో అత్యంత ప్రతిభను కనబరిచిన సర్పంచ్ భాగ్యవతి హరినాథ్‌ను అభినందిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. ఈనెల 15న ఎర్రకోటలో జరిగే సంబరాల్లో వారు పాల్గొననున్నారు.

హైవే పై పాడి రైతుల నిరసన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని కామినాయనపల్లి గ్రామ సమీపంలో చెన్నై – బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. కాగా కామినాయనపల్లి గ్రామస్తులు హైవే మీదుగా పంట పొలాల వద్దకు వెళ్లేందుకు తాతల కాలం నుంచి ఉన్న దారిని మూసివేసి హైవే పనులు సాగిస్తుండటంతో స్థానిక పాడి రైతులు గురువారం పశువులతో కలిసి హైవేపై నిరసన తెలిపారు. తమకు బాట దారి కల్పించాలని, ఇకనైనా అధికారులు స్పందించి తమ వ్యవసాయ పొలాల వద్దకు పాడి ఆవులు, పశువులను తీసుకెళ్లే దారిని కల్పించాలిని గ్రామస్తులు కోరుతున్నారు.

'ఎన్ అవెన్యూ' ప్రాజెక్టుకు భూమి పూజ

జిల్లా అభివృద్ధికి మరిన్ని ప్రైవేటు పెట్టుబడులు రావాలి: కలెక్టర్



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు ఖ్యాతిని పెంచేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్ఫూర్తితో సొంత ఊరి కోసం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. నగరంలోని న్యూట్రిన్ ఫ్యాక్టరీ స్థలంలో ఆధునిక హంగులతో నిర్మించనున్న 'ఎన్ అవెన్యూ' వాణిజ్య, గృహ సముదాయాల ప్రాజెక్టుకు గురువారం ఎన్‌ఆర్‌ఐ కొండా నరేంద్రతో కలిసి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చిత్తూరులో పెట్టుబడులు పెట్టడానికి మంచి అవకాశాలు ఉన్నాయని, మరిన్ని ప్రైవేట్ పెట్టుబడుల ద్వారా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మౌలిక సదుపాయాలు, ఇతర రంగాలలో ప్రైవేటు పెట్టుబడులను స్వాగతిస్తున్నామని, వీరి స్ఫూర్తితో మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ చిత్తూరు నగరంలో ప్రఖ్యాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. తంబళ్లపల్లెకు చెందిన ఎన్నారై కొండా నరేంద్రతో కలిసి ప్రపంచస్థాయి షాపింగ్ మాల్స్, హోటల్స్, గృహ సముదాల నిర్మాణాలను చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. చిత్తూరు చెందిన చాలా మంది దేశ, విదేశాల్లో బాగా స్థిరపడ్డారని ఇదే స్ఫూర్తితో వారంతా వచ్చి చిత్తూరులో పెట్టుబడులు పెట్టాలని కోరారు. రానున్న రోజుల్లో చిత్తూరు కేంద్రం అభివృద్ధికి కీలకంగా మారుతుందన్నారు. ఎన్నారై కొండా నరేంద్ర మాట్లాడుతూ చిత్తూరును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టినట్లు చెప్పారు. షాపింగ్ మాల్స్, 3 స్టార్ హోటల్ నిర్మిస్తున్నామన్నారు. అందరి సహాయ సహకారాలతో చిత్తూరును మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో గురజాల చెన్నకేశవులు నాయుడు, గురజాల జీవన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, టిడిపి పరిశీలకులు సునీల్ కుమార్, సీఎంటీ త్యాగరాజులు, కాజూరు బాలాజీ, గాంధీ పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ' నిధులు జమపై రైతుల హర్షం

చిత్తూరులో ట్రాక్టర్లతో ర్యాలీ



చిత్తూరులో

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రైతుల సంక్షేమం, అన్నదాతల సంతోషమే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని అన్నదాతలకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలులో భాగంగా మొదటివిడత నిధులు రూ.7వేలు జమైన సందర్భంగా చిత్తూరు నియోజకవర్గ రైతులు సంతోషంగా గురువారం వందలాది ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే గురజాల రైతులతో కలిసి స్వయంగా ట్రాక్టర్ నడుపారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు పాల్గొన్నారు.


గంగాధర నెల్లూరు: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ అన్నారు. ఈ సందర్భంగా పెనుమూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కృష్ణమ నాయుడు ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు నుంచి రైతుల ట్రాక్టర్లతో పెనుమూరు మార్కెటింగ్ కార్యాలయం వరకు 500 ట్రాక్టర్లతో రైతు సంబరాల విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర పొల్యూషన్ డైరెక్టర్ నాగేశ్వరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, పెనుమూరు మండల అధ్యక్షులు రుద్రయ్య నాయుడు, తలారి రెడ్డప్ప పాల్గొన్నారు.

మండల అధికారులు ప్రజాసమస్యలను ఆలకించండి: ఎంపిపి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల అధికారులు ప్రజాసమస్యలను ఆలకించాలని ఎంపీపీ అమరావతి అన్నారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఎంపీడీవో మహేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసమస్యలను పరిష్కరించే వేదిక మండల సర్వసభ్య సమావేశం అని ఈసమావేశానికి పలు శాఖ సిబ్బంది హాజరు కాకపోవడం వలన సమస్యలను తెలుసుకోలేకపోయామని, ఉన్న శాఖలు నివేదికలు సంపూర్తిని ఇవ్వలేదని ఎంపిపి అమరావతి తెలిపారు. సమావేశానికి హాజరయ్యేటప్పుడు సమస్య, పరిష్కారం రెండు తెలపాలని సమస్యను అలానే ఉంచి అభివృద్ధి అంటే సరైన పద్ధతి కాదని, సమస్యలు పరిష్కరించినప్పుడే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ హేమచంద్ర నాయుడు, తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పేదల కడుపు నింపే ప్రభుత్వం మాది: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పూతలపట్టు: కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, ప్రజల కడుపు నింపే ప్రభుత్వమని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ అన్నారు. గురువారం పూతలపట్టు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 2014- 2019 మధ్యకాలంలో చేపట్టిన పంచాయతీరాజ్, వెలుగు, గృహనిర్మాణ, పశువైద్య శాఖలకు సంబంధించిన బకాయిల బిల్లులు రూ.2.30కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షపూరితంగా బిల్లులను ఆపివేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో చర్చించి బకాయిల బిల్లులను మళ్లీ మంజూరు చేయించినట్లు వెల్లడించారు. చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గంగారపు గోపి, మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, పూతలపట్టు జెడ్పీటీసీ దేవకా, ఎంపీపీ కుమారి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మురళీ మోహన్‌ను సత్కరిస్తున్న మండల నాయకులు

చిత్తూరు మార్కెట్ కమిటీ

నూతన పాలకవర్గం నియామకం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం చేపడుతూ ఉత్తర్వులు జారీ చేసింది విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వుల పత్రాలను చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇందుమతి గురువారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి అందించారు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఛైర్‌పర్సన్‌గా ఝాన్సీ రాణి, వైస్ ఛైర్మన్‌గా పి.అనురాధ, మరో 18 మందిని సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

విలువలతో కూడిన విద్య అవసరం

స్టంట్ కొరియోగ్రాఫర్స్ రామ్, లక్ష్మణ్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నేటి సమాజానికి విలువలతో కూడిన విద్య చాలా అవసరమని స్టంట్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సంతపేట ఇందిరా నగర్‌లోని లిటిల్ రోజ్ గ్లోబల్ స్కూల్‌లో కష్ణాష్టమి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు నేటి సమాజంలో విలువలతో కూడిన విద్య చాలా అవసరమని అన్నారు. అలాగే తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించడం, తప్పు చేసిన వారిని క్షమించడం, ప్రేమతత్వాన్ని కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ బిడ్డలుగా పరిగణించాలని వారు చేసే చిన్న తప్పులను సరిదిద్ది ఉత్తమ భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత స్వీకరించాలన్నారు. అనంతరం లీగ్ ఆఫ్ యంగ్ హీరోస్ సూపర్ ఇండియా అనే పుస్తకాన్ని రామ్ లక్ష్మణ్ ఆవిష్కరించారు. స్కూల్ ఛైర్మన్ డాక్టర్ బి.గోపాల కృష్ణమూర్తి, పుస్తక రచయిత డైరెక్టర్ డాక్టర్ లోహిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి- వి కోట : పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు గెలిచిన సందర్భంగా మండల అధ్యక్షులు రంగనాథ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్టీఆర్ కూడలి వద్దకు టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. చేరుకున్నారు. పిఎసిఎస్ ఛైర్మన్ నారాయణస్వామి, ఈశ్వర్‌గౌడ్, ధీరజ్, నాగభూషణం, జయప్ప పాల్గొన్నారు.

వెదురుకుప్పం: పులివెందల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికలలో తెలుగుదేశం ఘన విజయం సాధించిన సందర్భంగా వెదురుకుప్పం మండలం పచ్చికాపలం కూడలిలో టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. జిల్లా నాయకులు బోడిరెడ్డి వెంకటరమణారెడ్డి, రాజశేఖర్ వర్మ, జయరామిరెడ్డి, వెంకటేష్, వెంకటాద్రి, శేషాద్రి పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్ : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివీద్ధి పనుల ఫలితంగా నేడు జడ్పిటిసి స్థానాల్లో గెలుపు సాధ్యమైందని, పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు గెలుపును బహుమతిగా అందించారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు.

శాంతిపురం: కడప జిల్లాలోని పులివెందల జెడ్పీటీసీ ఉపఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లతారెడ్డి, ఒంటిమిట్ట జెడ్పిటిసిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం సాధించడం పట్ల మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన, బాల్యవివాహాలు, ఫోక్సో యాక్ట్, బెట్టింగ్ యాప్స్ ద్వారా జరిగే అనర్థాలు గురించి అవగాహన కల్పించారు. ఎన్‌హెచ్‌ఆర్‌సిసిఎఫ్ ఛైర్మన్, నేషనల్ ప్రెసిడెంట్ మాదేశ్, పలమనేరు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్‌షా, సింగర్ నవ సందీప్ పాల్గొన్నారు.







ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలి: జెసి


సమావేశంలో మాట్లాడుతున్న జెసి విద్యాధరి


ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, మండల తదితర అధికారులతో వర్చువల్‌గా ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్‌ఓ మోహన్ కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ట్రైనింగ్ కలెక్టర్ నరేంద్ర పాడెల్, తదితరులు పాల్గొన్నారు. జెసి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్‌కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్‌కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను జెసి హెచ్చరించారు. కోర్టు కేసులకు వెంటనే కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, రెవెన్యూ, రీ సర్వే, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలోవినతలు అందజేశారని ఆమె తెలిపారు. మండలాల ప్రత్యేక అధికారులు, క్షేత్రస్థాయిలో పర్యటించి, మండలాల్లో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులు, తనిఖీలు చేసి సమస్యలను గుర్తించాలని తెలిపారు. జిల్లాలోని 10 ఎస్సీ, ఎస్టీ, కాలనీలలో ఉచిత వైద్యసేవలు అందించడానికి దశలవారీగా జిల్లాలోని అన్ని ఎస్సీ,ఎస్టి కాలనీలలో ఉచిత సేవలు అందించడానికి కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలని, డిసి హెచ్‌ఓను ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖలు హెచ్వోడీలు కచ్చితంగా ఉత్తర ప్రత్యుత్తల కొరకు కార్యాలయాలలో ఈ ఆఫీస్ ద్వారా ఫైల్ ను నిర్వహించాలని ఆదేశించారు.

జిలాల్లో నీటి నిర్వహణకు పటిష్టమైన చర్యలు: కలెక్టర్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిలాల్లో నీటి నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలియజేశారు. నీటి నిర్వహణ, భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ, తదితర అంశాలపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, సాగునీటి సంఘాల, ప్రాజెక్ట్ సంఘాల ప్రతినిధులు, జలవనరుల శాఖ అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నీటి నిర్వహణలో మన రాష్ట్రం దేశంలోనే ప్రధమ స్థానంలో ఉన్నదని, నీటి సంరక్షణలో ఉత్తమమైన మొదటి 10 జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ లోని 6 జిల్లాలు ఉన్నాయని, ఇది నీటి సంరక్షణకు మనం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఇదే స్పూర్తితో దేశంలో రాష్ట్రంలో కరువు సమస్యలు తలెత్తకుండా సమర్ధవంతమైన నీటి నిర్వహణ చేపట్టాల్సిన బాధ్యత సాగునీటి సంఘాల ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాలదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు ఎటువంటి నీటి కొరత లేకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జల్ సంచాయత్ ... జన్ బాగీధారి కార్యక్రమం కింద నీటి సంరక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలువలు, చెరువులలో పూడికతీత, బలహీనంగా ఉన్న కాలువల, చెరువుల గట్లను పటిష్ఠపరచడం, అన్ని చెరువులు, రిజర్వాయర్లలో పూర్తి స్థాయిలో నీటి నిల్వలు చేయడం, తదితర చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలియజేశారు. జిల్లాలో భూగర్భ జలాల స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకుంటు న్నామని, నీటి సంరక్షణ చర్యలలో భాగంగా ఫామ్ పాండ్స్ నిర్మిస్తున్నామని, చెరువులు, రిజర్వాయర్లలో పూర్థిస్థాయిలో నీటి నిల్వలకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.



విద్యార్థులకు స్కాలర్షిప్స్ పంపిణీ



ప్రజాశక్తి తిరుపతి సిటీ:కెనరా బ్యాంక్ తిరుపతి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి పేరుతో విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయం వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో ఆ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రామ్మోహన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పిల్లలు ఆర్థికంగా వెనకబాటుతనం వల్ల విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో, తమ బ్యాంకు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా స్కాలర్షిప్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు మూడు వేలు రూపాయలు, ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదువుకునే విద్యార్థులకు 5000 రూపాయల వంతున ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాథోడ్ కుమార్, ప్రభావతి, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

18న ఆఫ్ లైన్‌లో వాచీల వేలం

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు, టిటిడిలో అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన ఉపయోగించినవి / పాక్షికంగా దెబ్బతిన్న 19 లాట్ల వాచీలకు ఆగష్టు 18వ తేదీన ఆఫ్ లైన్ ద్వారా టెండర్ కం వేలం వేయనున్నారు. వాచీలలో టైటాన్, సిటిజెన్, సొనాటా, రాగ, టైమెక్స్ ఇతర స్మార్ట్ వాచెస్ లకు ఆఫ్ లైన్ ద్వారా టెండర్ కం వేలం వేయనున్నారు. ఆసక్తి కల్గిన బిడ్డర్లు వాచీల వేలంలో పాల్గొనవచ్చు. ఇతర వివరాలకు స్థానిక జనరల్ మేనేజర్(వేలములు) / ఏఈవో (వేలములు), టిటిడి, హరే కృష్ణ మార్గ్, తిరుపతిలో లేదా టిటిడి వెబ్ సైట్ లేదా 0877 - 2264429 ఫోన్ నెంబర్ ద్వారా గాని సంప్రదించగలరు.



చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించండి

తిరుపతి టౌన్ : నగరంలోని ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని రామచంద్ర పుష్కరిణీ, పట్నూలు వీధి, గిరిపురం, జ్యోతి థియేటర్ కూడలి తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను, ప్రజా ఫిర్యాదులను కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పరిశీలించారు. అలాగే ఎస్వీయూ తారకరామ స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. పట్నూల్ వీధిలోని కూరగాయల మార్కెట్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల అసహన వ్యక్తం చేశారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్లు తదితరులున్నారు.

సిఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్స్‌కు 'తెలుగుగంగ'

ప్రజాశక్తి -రేణిగుంట: రేణిగుంట సిఆర్ఎస్‌కు తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఇక్కడ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కషి చేస్తానని తిరుపతి పట్టణాభివద్ధి సంస్థ ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు... రేణిగుంట సిఆర్ఎస్‌లో గురువారం జరిగిన స్వచ్ఛత అభయాన్ ముగింపు కార్యక్రమంలో తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు...ఈ సందర్భంగా సి ఆర్ ఎస్ ఆవరణలో సిడబ్ల్యుఎం దేవసహాయం, ఇతర ఉద్యోగులతో కలసి మొక్కలు నాటారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తమ క్వార్టర్స్‌కు నూతన రోడ్లు వేయాలని, తెలుగుగంగ సౌకర్యం కల్పించాలని ఉద్యోగులు కోరడంతో ఆరు నెలల్లో నూతన రోడ్లు వేస్తానని, కమిషనర్‌తో చర్చించి తెలుగుగంగ పైప్‌లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిమజబాయ్, శ్రీనివాసరావు, రమేష్, రాజా రామ్మోహన్, బాబు, సదాశివరెడ్డి, మునికుమార్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : చట్టాలు, హక్కులపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని టూ టౌన్ సీఐ నగార్జున రెడ్డి సూచించారు. స్థానిక భాస్కరపేటలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా చైతన్యంపై అవగాహన కల్పించారు. చట్టాలు-హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటేనే సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టచ్చని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :గూడూరు, కె.వి హాస్పిటల్లో బిబిఆర్ ఫౌండేషన్, ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈనెల 17వ తేదీన బీపీ, షుగర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజాసైన్స్ వేదిక నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధులుగా గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హాజరై ప్రారంభిస్తారని తెలిపారు.




'కార్బన్' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కార్బన్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్‌చేశారు. తిరుపతి ఎయిర్‌పోర్టు సమీపంలోని కార్బన్ పరిశ్రమలో వేలాదిమంది కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. కార్మికులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా 12 గంటల పని చేయించుకుంటూ, 11వేల రూపాయల వేతనం చెల్లిస్తూ దారుణంగా ప్రవర్తిస్తున్నారన్నారు. కార్మికులకు సరైన భోజన వసతి, తాగునీరు, వాష్‌రూములు లేవన్నారు. ఉన్న వాష్‌రూములకు నీటిని నిలుపుదల చేసి మహిళల పట్ల అన్యాయంగా వ్యవహరిస్తున్నారన్నారు. మందులకు వందల రూపాయలు వసూలు చేస్తూ దందాగా మార్చారన్నారు. కార్మికుల పోరాటానికి సిఐటియు సంఘీభావం ప్రకటించిందన్నారు. కార్బన్ పరిశ్రమలో రెండు కంపెనీలు అధికారికంగా పనిచేస్తున్నాయని, ఈ రెండు కంపెనీలలో ఏడుగురు కాంట్రాక్టర్ల ద్వారా కార్మికులను సరఫరా చేస్తున్నారని, ఏడుగురు కాంట్రాక్టర్లు ఏడు రకాల వేతనాలు చెల్లిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

స్మార్ట్ రేషన్‌కార్డులు వచ్చేశాయ్..!



ప్రజాశక్తి - తిరుపతి టౌన్:తిరుపతి అర్బన్ మండలానికి 66 వేల 243 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చేశాయి. వచ్చిన వాటిని ఆగస్టు నెల 'కీ' రిజిస్టర్ ద్వారా తహసీల్దార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్ట 18 నుంచి సంబంధిత గ్రామ, రెవెన్యూ అధికారుల ద్వారా పంపిణీ చేయనున్నారు. గ్రామ రెవెన్యూ అధికారి ప్రతి కార్డుదారుని ఇంటికి వెళ్లి స్మార్ట్ కార్డు పంపిణీ చేసి అక్నాలజీమెంట్ తీసుకోనున్నారు. గురువారం తిరుపతి అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో స్మార్ట్ కార్డుల పంపిణీపై సివిల్ సప్లై అధికారులతో సమావేశం జరిగింది. ఎలాంటి ఇబ్బందీ కలగకుండా స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయాలని అర్బన్ తహశీల్దార్ సురేష్‌నాయక్ సిబ్బందిని ఆదేశించారు. ఉప తహశీల్దారు కిరణ్, గంగయ్య పాల్గొన్నారు.



తిరువెంకటానగర్ గ్రామస్తులకు ఇళ్లపట్టాలు



ప్రజాశక్తి - తడ:తడ మండలం ఇరకం గ్రామంలోని తిరువెంకటానగర్ గ్రామంలోని 172 మందికి ఇంటి పట్టాలను ఎంఎల్ఎ విజయశ్రీ, కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. 'డిప్' ద్వారా పట్టాలను అందుకున్న గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పూడికుప్పంలో 7 ఎకరాల 7 సెంట్ల భూమిలో 2.5 సెంట్ల చొప్పున అందరికీ పట్టాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ విజయశ్రీ మాట్లాడుతూ ఆగస్టు 15 లోపు ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తామని చెప్పిన కలెక్టర్ మాట నిలబెట్టుకున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరువెంకటనగర్‌లో నివసిస్తున్న మత్స్యకారుల పిల్లలు చదువుకోడానికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా , వారి జీవనోపాధి మెరుగుపడేలా ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. ప్రతి ఇంటికీ 2లక్షల 90వేలు ఉచితంగా హౌసింగ్‌శాఖ ద్వారా ఇస్తామని, పొదుపు రుణాలు 40వేలు బ్యాంకు ద్వారా ఇస్తామన్నారు. సద్వినియోగం చేసుకుని త్వరలోనే ఇల్లుకట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం, తిరువూరు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర బెస్తా వెల్ఫేర్ చైర్పర్సన్ బొమ్మన శ్రీధర్, మండల అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి పాల్గొన్నారు.

సెల్ ఫోన్ దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ:ముగ్గురు సెల్ ఫోన్ దొంగలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రెండు లక్షల 80 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు. స్థానిక ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 26న హైదరాబాద్‌కు చెందిన శ్రీవారి భక్తుడి నుంచి నిందితులు సెల్ ఫోన్ కాజేశారని తెలిపారు. సెల్ ఫోన్ డేటాను తెలుసుకుని పలుచోట్ల స్కానింగ్ చేసి, కమిషన్లు ఇస్తూ, అకౌంట్లోని నగదు అపహరణ చేశారన్నారు. నగదు పోగొట్టుకున్న బాధితుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని వారు వద్ద నుంచి రెండు లక్షల 80000 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఇస్కాన్ ఆలయం ముందు మురికి ప్రవాహం పేరుతో ప్రజాశక్తిలో గురువారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఇస్కాన్ ఆలయం ముందు మరమ్మతులకు గురైన మురికి కాలవను ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల లోపు కేవలం 9 గంటల వ్యవధిలో యుద్ధ ప్రతిపాదికన, మరమ్మత్తులు పూర్తిచేసి, సిమెంట్ కంకరతో కాలువను సిద్ధం చేసి, అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఆలయానికి వచ్చే భక్తులు, స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

యండమూరిని కలిసిన ఎబిఆర్ఎస్ఎం కార్యదర్శి



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్యాపకుడు, ఎబిఆర్ఎస్ఎం కార్యదర్శి డా. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, ప్రసిద్ధ రచయిత, మోటివేషనల్ స్పీకర్ యండమూరి వీరేంద్రనాథ్‌ని గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సమావేశంలో సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం, యువతలో సానుకూల ఆలోచనాభావం పెంపొందించే మార్గాలు, అలాగే ఆధునిక సాంకేతికతను విద్యలో సమర్ధవంతంగా వినియోగించే అవకాశాలపై ఇద్దరూ చర్చించారు. డా. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ "యండమూరి గారి రచనలు, ప్రసంగాలు ఎన్నో తరాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. సాహిత్యం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తేవాలనే ఆయన దృక్పథం ఆదర్శనీయం" అని పేర్కొన్నారు. యండమూరి లాంటి గొప్ప మోటివేషనల్ స్పీకర్ ను కలుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

పులివెందల ఉప ఎన్నిక ప్రజాస్వామ్యం అపహాస్యం



ప్రజాశక్తి - వెంకటగిరి: పులివెందల ,ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అరాచకాలకు ఉన్నతాధికారులు పోలీసులు వంట పాడారని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదు రుమల్లి రాంకుమార్ రెడ్డి విమర్శించారు. గురువారం వెంకటగిరి లోని ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. డీఐజీ స్థాయి అధికారి పార్టీ ఆఫీస్ కెళ్ళి అరెస్టులు చేయడం, ఎస్పీ స్థాయి అధికారులు ఇతర ప్రాంతాలకు చెందిన టిడిపి వారిని పోలింగ్ బూతుల్లోకి ఆహ్వానించి ఓట్లు వేయించడం, జిల్లా కలెక్టర్ సాక్షిగా దొంగ ఓట్లు పోలవుతున్న పట్టించుకోకపోవడం చూస్తే వీటిని ఎన్నికలు అంటారా అని ప్రశ్నించారు. ఓటర్లను పోలింగ్ బూతులకు రానివ్వకపోవడం, ఏజెంట్లను బయటకు నెట్టి వేయడం వంటి అరాచకాలు ఆ ఉప ఎన్నికల్లో చోటుచేసుకున్నాయని, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదని, టిడిపి మొదలుపెట్టిన సాంప్రదాయం భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని ఆంధ్ర రాష్ట్రం ఏమవుతుందోనన్న ఆందోళన అందరిలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజాదరణ ఉంది అనుకుంటే పిఎసిఎస్, నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ గా ఎందుకు నియమించారని ప్రశ్నించారు. ఆ ఎన్నికలు నిర్వహించాలంటే రాష్ట్రమంతా ఇలాంటి అరాచకం చేయాల్సి వస్తుందని, అది సాధ్యం కాదని భావించే నామినేటెడ్ గా త్రీ మెన్ కమిటీలను నియమించారని తెలిపారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించేలా న్యాయ పోరాటానికి దిగుతామని తెలియజేశారు.

మరో రెండు గంటలు మద్యం అందుబాటులో శోచనీయం...

కూటమి ప్రభుత్వం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మద్యం అందుబాటులో ఉంచడం శోచనీయమని నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రజారోగ్యాన్ని, రాష్ట్ర మహిళల అభీష్టానికి వ్యతిరేకంగా మద్యం షాపులు మరో రెండు గంటలు అదనంగా అందుబాటులో ఉంచడం, బెల్ట్ షాపులు వేలం వేయడం ఏమిటని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో పేద మధ్యతరగతి వారికి మద్యం అందుబాటులో ఉంచకూడదు అన్న కారణంగా ధరలు పెంచారని దాని ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెరిగింది అన్నారు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ నిర్ణయాలని మద్యం స్కామ్ అంటూ అక్రమ కేసులు బనాయిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రజల అవసరాలను గుర్తించి ప్రజల మేలుకోరి సంక్షేమ పథకాలను అందించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయం తధ్యమనీ తెలియజేశారు

విశ్వవిజేతల తయారీ కేంద్రం "విశ్వం టాలెంట్ స్కూల్"



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతిలో ఉన్న విశ్వం టాలెంట్ స్కూల్ విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల విజ్ఞానమే కాదు, భవిష్యత్ పోటీ ప్రపంచానికి సరిపోయే సమర్థతను అందిస్తోంది. ప్రాథమిక స్థాయి నుంచి పై తరగతుల వరకు విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ, జిల్లాలోనే కాక దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్కూల్‌గా ఎదిగిందని విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక వరదరాజు నగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ..



సైనిక్ స్కూల్ విజయాలలో విశ్వం విద్యార్థుల ఆధిపత్యం

2025 విద్యా సంవత్సరంలో నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో, విశ్వం విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకుతో పాటు అఖిల భారతస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించారని తెలిపారు. ఈ విజయం కేవలం వారి ప్రతిభను మాత్రమే కాదు, పాఠశాల నిర్వహణలో ఉన్న సిస్టమాటిక్ ట్రైనింగ్, తరచూ నిర్వహించే మాక్ టెస్టులు, నిపుణుల గైడెన్స్‌ను ప్రతిబింబిస్తోంది. 1000 మంది పైగా సైనిక్ స్కూల్‌లో స్థానం పొంది విశ్వం విద్యార్థులు రికార్డు నమోదు చేశారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక ఎంపికలు విశ్వం నుంచే, ప్రతి సంవత్సరం 50కి పైగా విశ్వం విద్యార్థులు సైనిక్ స్కూల్‌లోకి ప్రవేశం పొందుతున్నారని వెల్లడించారు.

నవోదయ విజేతల పుట్టినిల్లు

నవోదయ విద్యాలయాల ప్రవేశ పరీక్షల్లోను విశ్వం టాలెంట్ స్కూల్ విద్యార్థులదే డామినేషన్. ప్రశ్నల శైలిని ముందే అంచనా వేసే విధంగా శిక్షణ ఇవ్వడం, కాంటెంపరరీ కంటెంట్‌తో వారిని సిద్ధం చేయడం విజయానికి దారితీసింది. 2025 నవోదయ ఫలితాలలో 69 మంది తమ విద్యార్థులు ఎంపికయ్యారని, నవోదయ ప్రవేశ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విజేతలు విశ్వం నుంచే ఉండడం గర్వకారణం అన్నారు.

ఐఐటీ, నీట్, ఎన్ టీఎస్ఈ, ఒలింపియాడ్‌లలో గర్వకారణమైన విజయాలు

విశ్వం విద్యార్థులు జాతీయ స్థాయి ఒలింపియాడ్‌లు (గణితం, శాస్త్రం, ఇంగ్లీష్), స్పెల్ బీ పోటీలు, ఎన్ టీఎస్ఈ, ఎన్ ఎంఎంఎస్ వంటి స్కాలర్‌షిప్ పరీక్షల్లో మెరిసిపోతున్నారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత దృష్టి, వారానికి కనీసం మూడు రివిజన్ టెస్టులు, ఫలితాలపై విశ్లేషణ %-% ఇవన్నీ కలసి విజయం సాధించేందుకు మద్దతు ఇస్తున్నాయి. ఎన్ టీఎస్ఈ, ఎన్ ఎంఎంఎస్ లో అధిక ఎంపికలతో తమ విద్యార్థులు దూసుకెళ్తున్నారు. ప్రతిసారి జాతీయస్థాయి గణిత ఒలింపియాడ్‌లో తమ విద్యార్థులు మెరుస్తున్నారని, స్పెల్ బీ పోటీలలో రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రవేశాలు కొనసాగుతున్నాయి %-% మీ బిడ్డ భవిష్యత్తుకు బంగారు బాట విశ్వం అని పేర్కొన్నారు. తరగతులు: 1 నుంచి 10 వరకు, ప్రత్యేక కోర్సులు: సైనిక్, నవోదయ, ఆర్ ఐఎంఎస్, మిలిటరీ స్కూల్, ఒలింపియాడ్స్, ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ అందిస్తున్నామన్నారు. వివరాలకు 8688888802 , 9399976999 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సదుపాయాలు, శిక్షణలో ప్రత్యేకత:

ప్రతీ తరగతిలో ఐఐటీ ఫౌండేషన్ ఇంటిగ్రేటెడ్ మోడల్
సైనిక్, నవోదయ కోచింగ్‌కు ప్రత్యేక టీచర్ల బృందం
తరచూ జరిగే మాక్ టెస్టులు,డౌట్ క్లియరింగ్ సెషన్లు
పిల్లల వ్యక్తిత్వ వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్ట్ వర్క్‌లు, కమ్యూనికేషన్ ట్రైనింగ్, ప్రెజెంటేషన్ స్కిల్స్ అభివృద్ధి.

ఘనంగా తిరంగా ర్యాలీలు

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్ర గిరి): చంద్రగిరి మండలం, ఎ.రంగం పేట మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో గురువారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. 10 వేల మంది విద్యార్థులతో 4 కిలోమీటర్ల మేర ర్యాలీ చేపట్టారు. మూడు వందల మీటర్ల పొడవైన జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యంబియు చాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు, ప్రో చాన్సురల్ మంచు విష్ణు, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు, రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, చిత్ర నాయకుడు శివ బాలాజీ ర్యాలీకి ముందుగా నడుస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యంబియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరయాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన రైల్వే స్టేషన్ సూపర్ ఇంటెండెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తిని నింపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివేకానంద కోచింగ్ సెంటర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వివేకానంద కోచింగ్ సెంటర్ మల్లికార్జున మాట్లాడుతూ భారీ ర్యాలీ నిర్వహించేందుకు సహకరించిన పాఠశాలల యాజమాన్యాలకు, పాల్గొన్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కోచింగ్ సెంటర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్:పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ కేడెట్లు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని స్మరించుకోవడం కర్తవ్యమని తెలిపారు. విద్యార్థులు త్రివర్ణ పతాకాలు చేతబట్టి భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య, ఎన్‌సిసి అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ అధికారులు



డాక్టర్ కె. శ్రీనివాసులు, వి.బాబురావు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుజన, ఏ.నాగేశ్వరరావు, డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ జి.గంగయ్య, జ్యోతి తదితర అధ్యాపకులు, ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ వి.సేతురామ్, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, ప్రోక్టార్ ప్రొ.సి.రంగనాథన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో వెయ్యి మంది విద్యార్థినుల చేత హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డా.సి.భువనేశ్వరి అధ్యక్షతన గురువారం జాతీయ జెండాలతో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు జెండాలు చేతబూని కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి డిగ్రీ కళాశాల మీదుగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

పులివెందుల ఫలితం చెంపపెట్టు

ప్రజాశక్తి - క్యాంపస్ : రాబోవు రోజుల్లో జగన్ పార్టీకి ఏ ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో ఎక్కడ డిపాజిట్లు కూడా రావని, చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు ఆయన పతనానికి నాంది అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల జరగడంతో ప్రజాస్వామ్యం గెలిచిందని పులివెందుల ప్రజల తీర్పు జగన్ అహంకారానికి చెంపపెట్టు లాంటిదని ఆనంద్ గౌడ్ తెలిపారు.

ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ర్యాగింగ్ చట్ట రీత్యా నేరమని ఒకటవ పట్టణ ఎస్ఐ తిరుపతయ్య పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని లయోలా జూనియర్ కాలేజీలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్ల పట్ల ర్యాగింగ్‌కి పాల్పడటం చట్ట వ్యతిరేకం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడానికి ఇక్కడకు వచ్చారని, అందరూ కుటుంబ సభ్యులలా మెలగాలన్నారు. అనంతరం ర్యాగింగ్ చట్టాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

పాత బిల్లుల చెల్లింపునకు చర్యలు : చల్లా బాబు

ప్రజాశక్తి- రొంపిచెర్ల: పలు అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న వారికి పాత బిల్లులు చెల్లించి ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా బాబు అన్నారు. ఎంపిడీవోలు, ఏపీవోల ఇతర శాఖల అధికారులతో రొంపిచర్లలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2014-19 మధ్య కాలంలో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, పశుగ్రాసం, వెలుగు ద్వారా మామిడి మొక్కల పెంపకం తదితర పనులు చేసిన వారికి గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో బిల్లులు చెల్లించక పోవడంతో ఆర్థికంగా నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వారి కష్ట, నష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి పాత బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బిసి. కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, డ్వామా ఏపీడీ, ఎంపిడీవోలు, ఏపీవోలు, ఏపీఎం లు, పంచాయతీ రాజ్ ఏఈలు పాల్గొన్నారు.

నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై నమ్మకం ఉంచి మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించడం పట్ల సిఎంటి త్యాగరాజు ముఖ్యమంత్రికి, చిత్తూరు జిల్లా ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిత్తూరులోని ఒకటో డివిజన్ బాధ్యుడిగా పార్టీ గెలుపు కోసం పనిచేయడం జరిగిందని, తన సేవలను గుర్తించి మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొదలియార్ కులస్తుల సంక్షేమం కోసం పనిచేయనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన రవితేజ

ప్రజాశక్తి- చౌడేపల్లి: మండలంలోని చారల పంచాయతీ చారాల గ్రామానికి చెందిన బాలసుబ్రమణ్యం కుమారుడు, రవితేజ (25) గురువారం ట్రాక్టర్ బోల్తా పడటంతో మరణించారు. పోలీసులు తెలిపిన మేరకు.. రవితేజ గ్రామ సమీపంలో పంట పొలాల్లో ట్రాక్టర్‌తో దున్నడానికి పొలంలోకి వెళ్లడానికి గట్టు ఎక్కిస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడడంతో తలకు తీవ్రమైన గాయమైంది. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రవితేజ మరణించాడు.

తండ్రి మందలించాడని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: తండ్రి మందలించాడని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని వెలుతురు చేను గ్రామంలో చోటు చేసుకున్నది. ఎఎస్ఐ మల్లప్ప ఇచ్చిన సమాచారం మేరకు.. వెలుతురు చేను గ్రామానికి చెందిన వేలు కుమారుడు ఉపేంద్ర (18) ప్రవర్తన సర్దేదని ఉపేంద్రను తండ్రి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన ఉపేంద్ర గ్రామ సమీపంలోని గొర్రెల దొడ్డిలో గల కొయ్యకు ఉరివేసుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న ఉపేంద్ర

కలెక్టర్‌తో సమావేశమైన ఎంపీ, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరి నియోజకవర్గ పర్యటనలో భాగంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్, నగరి ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో సమావేశమయ్యారు. నగరిలో నెలకొన్న రెవెన్యూ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో నగరి నియోజకవర్గం, నగిరి మండలం, తెరణి గ్రామానికి చెందిన దళితులు తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు విన్నవించగా తక్షణం స్పందించిన ప్రజాప్రతినిధులు, తెరణి గ్రామ దళితులకు ఇంటి స్థలాలను కేటాయించాలని అక్కడే ఉన్న కలెక్టర్‌కి సూచించారు. దీంతో కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులకు ఇంటి స్థలాలను మంజూరు చేసి, వారి సమస్యకు అక్కడికక్కడే పరిష్కారమార్గాన్ని చూపారు. ఇలాగే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజానీకానికి ఆటంకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అదే సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ప్రజల సమస్యలను పరిష్కరించాలి : ఎంపిడిఓ



ప్రజాశక్తి - రొంపిచర్ల: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల స్థాయి సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఎస్.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, తహసీల్దారు అమర్నాథ్ పాల్గొన్నారు. ఎంపీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అర్హులైన పేదలకు భూ పంపిణీలో మంజూరు చేసిన పట్టాలను రైతులకు పంపిణీ చేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు బంజరు భూముల పట్టాలను భూ పంపిణీ పథకంలో మంజూరు చేశారని, అయితే పట్టాదారు పాసు పుస్తకాలలో తహశీల్దారు సంతకం చేయలేదని పంపిణీ నిలిచిపోయిందని అన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకుని పట్టాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తాను కొత్తగా బాధ్యతలు తీసుకున్నానని దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు. రోడ్డు మీద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని, దీనివల్ల ప్రమాదాలు జరిగితే భారీ ప్రాణ నష్టం సంభవిస్తుందని, రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేయాలని ఏఈ రాంప్రసాద్ రెడ్డిని ఆదేశించారు. రోడ్డుకు దూరంగా స్థలాలు ఎవరూ ఇవ్వడం లేదని అందుకే రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని ఏఈ వివరించారు. సబ్సిడీ కింద జొన్న మొక్కజొన్న విత్తనాల కోసం ప్రతిపాదనలు పంపామని, ఈ విత్తనాలను రైతులకు 75 శాతం సబ్సిడీతో ఇస్తామని పశు వైద్యాధికారి ఉష తెలియజేశారు. పాడి రైతుల స్థితిగతులను సర్వే చేశామని, 1966 మంది రైతులను సర్వేలో గుర్తించామని ఏవో శ్రావణి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం పీహెచ్‌సిలో కుక్కకాటుకు మందుల కొరత ఉందని, వీధులలో తిరిగే కుక్కలకు ఇంజక్షన్లు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ నాలుగు నెలల కాలంలో 85 మంది కుక్క కాటుకు గురయ్యారని తెలిపారు. సిడిపిఓ వాణి శ్రీదేవి, ఎంఈఓ ఇందిరా, ఎంపీటీసీలు సిరాజునిసా, రమణమ్మ, సంపూర్ణమ్మ, సర్పంచులు సుధారాణి, అన్సర్ భాష, ఏపీవో బాలమురళి, ఏపీఎం హరినాథ్ పాల్గొన్నారు.

లక్ష్యం సాధించినపుడే అసలైన స్వాతంత్ర్యం : యండమూరి

ప్రజాశక్తి - క్యాంపస్

'నీ లక్ష్యం సాధించినపుడే నీకు అసలైన స్వాతంత్ర్యం లభిస్తుంది' అని రచయిత, మోటివేషనల్ స్పీకర్ యండమూరి వీరేంద్ర నాథ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని యువతకు స్ఫూర్తిని ఇచ్చేందుకు తిరుపతి ఎమ్.ఆర్. పల్లి సర్కిల్ వద్ద వున్న కౌటిల్య ఇన్స్టిట్యూషన్ లో గురువారం ప్రముఖ సినీ, నవల రచయిత, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ఇటీవల తెలంగాణ ప్రభుత్వంచే రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్ చే 'స్టెప్ ఫర్ సక్సెస్' అనే అంశం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. తిరుపతిలోని పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు, పోటి పరీక్షలకి సన్నద్ధమవుతున్న డిగ్రీ/బి.టెక్/పిజి విద్యార్థులు, యువత, తల్లితండ్రులు హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ ద్వారా బ్యాంకు, ఎస్ఎస్సి (స్టాఫ్ సెలక్షన్ కమిషన్), క్యాట్, ప్లేస్ మెంట్స్, అనేక పోటీ పరీక్షలలో విజయానికి కావాల్సిన వ్యూహాలు, నాయకత్వ లక్షణాలు, ఏకాగ్రత , జ్ఞాపక శక్తి మెళకువలు, మొబైల్ ఫోన్ నుండి విముక్తి, ఒత్తిడి నిర్వహణ వంటి విషయాలపై యండమూరి వీరేంద్ర నాథ్ విద్యార్థులు చేత సాధన చేయించారు. ఈ వర్క్ షాప్ లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు యండమూరి గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు. వైఫల్యాలను విజయాలకు దారి తీసే మెట్లుగా మార్చుకోండి...' అన్నది పాత సామెత. 'అసలు వైఫల్యమే లేనంతగా కష్టి చెయ్యండి' అన్నది- పోటీ ప్రపంచంలో కొత్త సామెత అన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే కావలసింది 'లాజికల్ థింకింగ్' (తార్కిక ఆలోచన). ప్రత్యేక నైపుణ్యాన్ని పెంచుకోకుండా, ఉద్యోగాలలో అడుగు పెట్టడం ద్వారా ఎంతో మంది విద్యార్థులు తమ కెరీర్ లో విఫలమవుతున్నారు. ప్రస్తుతం ఈ సంవత్సరం టి.సి.ఎస్, మైక్రో సాఫ్ట్ , గూగుల్ వంటి ఎన్నో దిగ్గజ కంపెనీ లు లే ఆఫ్ లలో మొదటి వేటు ఈ ప్రధాన నైపుణ్య లోపం వున్న ఉద్యోగులపైనే అన్నారు. ఈ కార్యక్రమంలో కౌటిల్య డైరెక్టర్ శ్రీధర్, సీనియర్ ఫ్యాకల్టీ ఎన్.హరి, ఎస్.ఎస్. రెడ్డి పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ఘాతానికి...

యువరైతు షణ్ముగం మృతి

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో సోలార్ విద్యుత్ ఘాతానికి గురై యువరైతు శ్రీరామ్ షణ్ముగం (32) మృతిచెందాడు. ఈ ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. వేలాయుధం కుమారుడు శ్రీరామ్ షణ్ముగం సాగులో ఉన్న పంటకు నీరు పారేందుకు పొలం వద్దకు బుధవారం సాయంత్రం వెళ్లాడు. ఈ నేపథ్యంలో నీటి పంపింగ్ కోసం సోలార్‌ను ఆన్ చేయడానికి దగ్గరకు వెళ్లగానే అనుకోకుండా సోలార్ ఫెన్సింగ్‌పై పడ్డాడు. దీంతో సోలార్ ఫెన్సింగ్‌లో చిక్కుకుని సోలార్ విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందాడు. ఈ ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో షణ్ముగం మృత్యువాత పడ్డాడు. రాత్రయినా షణ్ముగం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లగా అప్పటికే విగతజీవిగా పడి ఉన్నాడు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ షణ్ముగం కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఎకోనేటి ఆదిమూలం గురువారం మదనంబేడు చేరుకుని షణ్ముగం భౌతికకాయానికి నివాళి అర్పించారు. తండ్రి వేలాయుధంను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. 10వేల నగదును ఆర్థికసాయంగా అందించారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ భరోసా కల్పించారు.



మృతుడు శ్రీరామ్ షణ్ముగం (ఫైల్ ఫోటో)

రామనాథపురం టోల్ ప్లాజా ప్రారంభం

ప్రజాశక్తి- వి కోట: మండల పరిధిలోని బోయ చిన్నాగనపల్లి పంచాయతీ రామనాథపురం వద్ద ఎన్ హెచ్ 75పై కొత్తగా టోల్ ప్లాజాను ఎన్‌హెచ్‌ఈ శ్రీనివాసులు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. 7 ఏడేళ్ల క్రితం మంగళూరు నుంచి తిరువన్నామలైకు వెళ్లే ఎన్‌హెచ్ 234లో పనులు ప్రారంభించిన ఎస్ఆర్‌కె కన్స్ట్రక్షన్ సంస్థ సుదీర్ఘ కాలం పాటు రోడ్డు పనులు చేపట్టారు. ఇదే రహదారి ప్రస్తుతం ఎన్‌హెచ్ 75గా మార్పు చెందగా ఇటీవల ఆంధ్ర రాష్ట్ర పరిధిలో పనులు పూర్తి కావడంతో రామనాథపురం వద్ద టోల్ ప్లాజాను అందుబాటులో తీసుకొచ్చారు. తమిళనాడు రాష్ట్రం పరిధి తిరువన్నామలై నుండి ఆంధ్ర రాష్ట్ర నాయకనేరి అటవీ ప్రాంతంలో మొదలై వీకోట పట్టణం వరకు 16 కిలోమీటర్లు పలమనేరు -కుప్పం రహదారిలో కస్తూరి నగరం వద్ద నుంచి మదనపల్లి మీదుగా కర్ణాటక సరిహద్దుల్లో 3.5 కిలోమీటర్లు మొత్తం 19.5 కిలోమీటర్లు మేర మన రాష్ట్రంలో ఈ రహదారి విస్తరించి ఉంది. గురువారం టోల్ ప్లాజాను ఎన్‌హెచ్ అధికారులు మోడ్రన్ కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ రామచంద్రారెడ్డి నేతృత్వంలో ప్రారంభించారు. అటు ఇటు 8 లైన్లు వాహన రాకపోకలకు టోల్ ప్లాజా అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు.

బృందావన్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ కుమారి, పాఠశాల డైరెక్టర్ ప్రియతేజ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూజా కార్యక్రమంలో పాఠశాలలోని చిన్నారులు చిన్ని కృష్ణులు, గోపికలు, యశోద, రాధాకృష్ణులుగా అందమైన వివిధ వేషధారణతో అందరినీ అలరించారు. పిల్లల నృత్య ప్రదర్శనలు అనంతరం పిల్లల చేత ఉట్టి కొట్టించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

కుప్పం డీఎస్పీ పార్థసారథి

ప్రజాశక్తి- రామకుప్పం: గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కుప్పం డీఎస్పీ పార్థసారథి కోరారు. రామకుప్పం పోలీస్‌స్టేషన్ వద్ద గురువారం కుప్పం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై వెంకట మోహన్‌తో కలిసి గ్రామస్తులతో పీస్ కమిటీ (శాంతి పరిరక్షణ కమిటీ) సమావేశం నిర్వహించారు. త్వరలో స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాలు, గణేష్ ఉత్సవాలు రానున్నాయని, గ్రామాల్లో శాంతియుత వాతావరణంతో వాటిని జరుపుకునేలా పలు సూచనలు అందించారు. చట్టాన్ని అతిక్రమించేలా ప్రవర్తిస్తే ఎంతటి వారైనా శిక్షార్హులని హెచ్చరించారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే సీఎం చంద్రబాబు ధ్యేయం: ఎంపి



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రైతే దేశానికి వెన్నెముక అన్న నేపథ్యంలోనే అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈక్రమంలోనే అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టి, పెట్టుబడి నిధి కింద ఏటా రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని రైతన్నలకు అందించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్నారని చెప్పారు. తొలివిడతగా ఇప్పటికే రూ.7 వేల రూపాయలను అన్నదాతల ఖాతాల్లోకి జమ చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నగరి రైతన్నలు గురువారం నగరిలో నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమాన్ని ఎంపీ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే హాజరై ప్రారంభించి ఎంపి స్వయంగా ట్రాక్టర్ తోలారు.

ఎన్‌హెచ్- 716 హైవే పనులను పరిశీలించిన కలెక్టర్



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నేషనల్ హైవేకు సంబంధించి నాణ్యమైన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నగిరి మండలంలోని చెన్నై, తిరుత్తని, రేణిగుంట నేషనల్ హైవే 716 పనులను నగిరి, తడుకు, నేతం కండ్రిగ, వికెఆర్ పురం వద్ద టోల్ గేట్ వద్ద టోల్ ప్లాజా పనులను, కీళ్ళపట్టు గుడి వద్ద జరుగుతున్న నేషనల్ హైవే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కూడలలో ప్రమాదక హెచ్చరికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తడుకు, నేతం కండ్రిగ, వికెఆర్ పురం వద్ద టోల్ గేట్ వద్ద టోల్ ప్లాజా పనులను, కీళ్ళ పట్టు గుడి వద్ద జరుగుతున్న నేషనల్ హైవే పనుల రోడ్డు మ్యాప్ ను చూసి అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. అనంతరం ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులను పరిశీలించారు. పనుల నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడంతో పాటు, ప్రాజెక్టును నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్య జంక్షన్స్‌లో రేడియం స్టిక్కర్స్, లైటింగ్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత కన్స్ట్రక్షన్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. కార్యక్రమంలో నగిరి ఆర్‌డిఓ, ఎంఆర్ఓ, ఎన్‌హెచ్ఎఐ అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు వరం లాంటిదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 4లక్షల చెక్కులను గురువారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
విద్యుత్‌శాఖ కార్యాలయ సిబ్బంది, కె.వి.బి.పురం మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులకు, కర్షకులకు, నాయకులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని, వడమాలపేట మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి దినపత్రికు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు మరియు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని, పుత్తూరు, తిరుపతి జిల్లా.

ప్రజాశక్తి విలేకర్లు కావలెను
తెలుగు దినపత్రిక
విలేకర్లు కావాల్సిన కేంద్రాలు :
చిత్తూరు జిల్లా : నింద్ర, విజయపురం, కార్వేటి నగరం, ఐరాల, సదుం, కుప్పం, రామకుప్పం.
తిరుపతి జిల్లా : బాలాయపల్లి, పెళ్ళకూరు, ఓజిలి, సూళ్ళూరు పేట రూరల్, నారాయణవనం, వడమాలపేట, చంద్రగిరి, పాకాల
రాజకీయ అవగాహన, సామాజిక స్పృహ కలిగి ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రాధాన్యత.
సంప్రదించవలసిన చిరునామా: ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం
16, 17, ఇండస్ట్రియల్ ఎస్టేట్, రేణిగుంటరోడ్డు, తిరుపతి- 517 506
వివరాలకు సంప్రదించండి : 9490099261, 9490099264

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు మరియు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది, వడమాలపేట మండలం, తిరుపతి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు మరియు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి - అభిమాని, పుత్తూరు, తిరుపతి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
రాధారాణి, ఎ.ఓ, ఉద్యానవనశాఖా అధికారి, కె.వి.బి.పురం మండలం

గత32 సంవత్సరాలుగా శ్రీ వెంకటాచల సన్నిధి సమీపంలో బైరాగిపట్టెడ నందు ప్రచార ఆర్భాటాలకు దూరంగా విద్యార్థుల అత్యున్నతే పరమావధిగా కృషి చేసే ఉత్తమ ఉపాధ్యాయ బృందంతో విజయాలు సాధించడం
శ్రీ బాబా విద్యానికేతన్ ప్రత్యేకత
WE FOCUS : EDUCATION, DISCIPLINE, ETHICS, SPORTS & GAMES, SOFT SKILLS
Dr. L. RAMESH BABU, Correspondent
జయనగర్, బైరాగిపట్టెడ, తిరుపతి. ఫోన్ : 7097779332

79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
Baba's I-FOCUS SCHOOL
CBSE oriented Curriculum with trained NCERT Teachers
Audio, Visual and play way method of teaching
Special focus on developlment of individual
Personal and intensive care on slow learners
Quality education with best learning facilities
Communication Skills
A/C CAMPUS
IIT-JEE-NEET ప్రత్యేక శిక్షణ
Srivari Nagar, Oteru, Tirupati (Rural), Ph : 70977 79331, 98662 32640